నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 14, మార్చి 2026 16 పేజీలు






# నిఘా నీడలో.. పది పరీక్షలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) నేటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. నిఘా నీడలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ఈసారి ఒక్కొక్క సబ్జెక్టు పరీక్షకు మధ్యలో మూడు నుంచి నాలుగు రోజులు సెలవులు ఇచ్చారు. ఏప్రిల్ 10 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, డెస్క్ బెంచీలు తదితర సౌకర్యాలను కల్పించారు. జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 69 మంది సిఎస్ లు, 69 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లను నియమించారు.

**జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలు**

**ఐదు నిమిషాలు దాటితే నో ఎంట్రీ**



2 లో..



640 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. వీరికి శుక్రవారం సమావేశం నిర్వహించి పరీక్షల నిర్వహణకు సంబంధించి సూచనలు సలహాలు ఇచ్చారు. పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని సిఎస్, డి వో లు ఆదేశించారు. జిల్లాలో సిట్టింగ్ స్క్వాడ్స్ 69 మంది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నలుగురిని నియమించారు. జిల్లా లో రెగ్యులర్ విద్యార్థులు 12,364 మంది పరీక్షలు రాయనున్నట్లు జిల్లా విద్యాశాఖ

- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు
- కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- అందుబాటులో హెల్ప్ లైన్ నెంబర్



2 లో..

# గ్యాస్.. గోస!

- గడువు పెంపుపై వినియోగదారుల బెంబేలు
- సవాలుగా మారిన సిలిండర్ సరఫరా
- మొరాయిస్తున్న మిస్ కాల్ సర్వీస్
- నిబంధనల మార్పుతో మరిన్ని కష్టాలు
- రోజంతా గ్యాస్ గోదాముల వద్ద బారులు
- అప్రమత్తమైన అధికార యంత్రాంగం
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 10.56 లక్షల గ్యాస్ కనెక్షన్లు
- ఉజ్వల కింద 121514 కనెక్షన్లు,
- దీపం పథకం కింద2040 24 కనక్షన్లు ,
- సాధారణ కనెక్షన్ల కింద 7269 58 కనెక్షన్లు

## యుద్ధం తెచ్చిన గుడిబండ..

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: గ్యాస్ సిలిండర్ సరఫరా వ్యవస్థ వినియోగదారులకు పెద్ద సవాలుగా మారుతోంది. ఇటీవల బుకింగ్ విధానంలో మార్పులు, మిస్ కాల్ సర్వీస్ పనిచేయకపోవడం, సరఫరాలో ఆలస్యం వంటి కారణాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిలిండర్ కోసం వినియోగదారులు ఉదయం నుంచే గ్యాస్ గోదాముల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది.

# గ్యాస్ కొరతపై అపోహలు నమ్మొద్దు



2 లో..

- ప్రజలకు పూర్తి సరఫరా చేస్తాం
- ఇప్పటివరకు 288 కేసులు నమోదు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

# వేసవిలో తాగు, సాగునీటి కొరత లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 13 వేసవిలో తాగు, సాగునీటి కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల



2వ పేజీలో..

కలెక్టర్లు, ఇరిగేషన్, వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులతో సాగు, తాగునీరు, ఎల్పిజి గ్యాస్ సరఫరా తదితర విషయాల

## నిఘా నీడలో పది పరీక్షలు

### మొదటి పేజీ తరువాయి..

అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్షల సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని పోలీస్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఈ మేరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. విద్యార్థులు తమ వెంట తెచ్చుకున్న బ్యాగులు తదితర సామాగ్రి భద్రపరచుకునేందుకు తరగతి గదులు లేకపోతే ప్రత్యేక కౌంటర్స్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. సీసీ కెమెరాలు ముందే ప్రశ్న పత్రాల బండిల్స్ తెరవాల్సి ఉంటుంది. జవాబు పత్రాలను కూడా కెమెరాల ముందే సీల్ చేయాలి. ఏడు సబ్జెక్ట్స్ కు సంబంధించి పరీక్షలు జరుగుతాయి. సైన్సు పరీక్షకు సంబంధించి భౌతిక, జీవ శాస్త్రం రెండు భాగాలుగా రెండు రోజులు జరుగుతాయి. ఉదయం 9:30 గంటల నుంచి 11 గంటల వరకు మాత్రం భౌతిక , జీవ శాస్త్రం పరీక్షలు ఇస్తారు. ఐదు నిమిషాలు దాటితే పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించరు. 9:35 నిమిషాల వరకు అనుమతి ఉంటుంది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు 357 ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులు 12,409 మంది పరీక్షలు రాయనున్నారు. 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ ను నియమించారు. మెరుగైన ఫలితాల సాధనకు ఈ విద్యా సంవత్సరం అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. నవంబర్ నుండి ప్రతిరోజు ఒక పూట ప్రత్యేక తరగతులను గంటసేపు నిర్వహించారు. జనవరి నుండి రెండు పూటలా ప్రత్యేక తరగతులను నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు. సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన తర్వాత అల్పాహారం అందజేసి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. టైం టేబుల్ నిర్ణయించి అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులను కొనసాగించారు. కలెక్టర్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు అందజేశారు. ఈసారి జిల్లా వ్యాప్తంగా మెరుగైన ఫలితాలను సాధించే దిశగా జిల్లాను ఫలితాల్లో ముందు వరుసలో నిలిపేలా అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశారు. సందేహాలు ఉంటే డీఈవో కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 98488 09754 ను సంప్రదించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. పాఠశాల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకపోతే ఆన్లైన్ నుండి నేరుగా డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు హాజరయ్యే అవకాశాన్ని ఎస్ఎస్సి బోర్డు కల్పించింది. అదేవిధంగా 80969 58096 నంబర్కు వాట్సాప్ లో హాయ్ అని మెసేజ్ చేసి ఎస్ఎస్సి హాల్ టికెట్ అని సందేశం ఇస్తే ఐచ్ఛికాల ఆధారంగా హాల్ టికెట్ పొందవచ్చని అధికారులు తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలో టాప్ 10 లో నిలిపే లక్ష్యంతో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## గ్యాస్.. గోస!

### మొదటి పేజీ తరువాయి..

**మిస్ కాల్ సర్వీస్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు...**

సాధారణంగా వినియోగదారులు మిస్ కాల్ ద్వారా సులభంగా గ్యాస్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. అయితే ఇటీవల ఈ సేవ తరచుగా పనిచేయకపోవడంతో బుకింగ్ ప్రక్రియ నిలిచిపోతున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. పలుమార్లు మిస్ కాల్ ఇచ్చినా స్పందన రాకపోవడంతో ప్రజలు నేరుగా గ్యాస్ ఏజెన్సీలను ఆశ్రయిస్తున్నారు.

**గోదాముల వద్ద భారీ క్యూలు...**

మిస్ కాల్ సేవ నిలిచిపోవడంతో అనేక మంది వినియోగదారులు ప్రత్యక్షంగా గ్యాస్ గోదాములకు వెళ్లి బుకింగ్ చేసుకోవాల్సి వస్తోంది. దీంతో రోజంతా అక్కడ పెద్ద ఎత్తున క్యూలు కనిపిస్తున్నాయి. కొందరు మహిళలు, వృద్ధులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గడువు నిబంధనలపై గందరగోళంకొత్త నిబంధనల ప్రకారం కొన్ని సందర్భాల్లో బుకింగ్ గడువు, డెలివరీ వ్యవస్థలో మార్పులు వచ్చినట్లు సమాచారం. దీనిపై స్పష్టత లేకపోవడంతో వినియోగదారులు గందరగోళానికి గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో సిలిండర్ డెలివరీ ఆలస్యం అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.

**యుద్ధ ప్రభావం ఉందా?..**

అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా యుద్ధ పరిస్థితుల కారణంగా గ్యాస్ సరఫరా ప్రభావితం అవుతుందనే చర్చలు వినియోగదారుల్లో జరుగుతున్నాయి. అయితే అధికారికంగా సరఫరాలో పెద్ద అంతరాయం లేదని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ డిమాండ్ ఎక్కువగా ఉండటంతో కొన్నిచోట్ల ఆలస్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. అప్రమత్తమైన అధికార యంత్రాంగం వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో సంబంధిత అధికారులు పరిస్థితిని పరిశీలిస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్ద సరఫరా, బుకింగ్ వ్యవస్థపై పర్యవేక్షణ పెంచినట్లు సమాచారం. వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

**జిల్లాలో భారీ సంఖ్యలో గ్యాస్ వినియోగదారులు..**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో గ్యాస్ వినియోగం భారీగా ఉంది. అధికారిక గణాంకాల ప్రకారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా మొత్తం 10.56 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఉజ్వల పథకం కింద1,21,514, దీపం పథకం కింద 2,04,024, సాధారణ కనెక్షన్లు కింద 7,26,958 వినియోగదారులు ఉండటంతో సరఫరాలో చిన్న అంతరాయం వచ్చినా ప్రభావం వెంటనే కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో 20 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సుమారుగా 2,54,768 కనెక్షన్లు వినియోగదారులకు పంపిణీ చేశారు . అందులో ఉజ్వల కనెక్షన్ల కింద 12 ,907ఉండగా దీపం కనెక్షన్ కింద 45,428, గృహ అవసరాల కింద 1,94,579 ఉండగా వాణిజ్య అవసరాల కనెక్షన్ల కింద 1854 చొప్పున ఉన్నాయి. అదే నల్గొండ జిల్లా పరిధిలో సుమారుగా 48, 410 కనెక్షన్ ఉండగా అందులో 68, 29 5 ఉజ్వల, 99, 5 37 దీపం, 3,16,268 సాధారణ కనెక్షన్లు , సూర్యాపేట జిల్లాలో సుమారుగా 3,66,374 కనెక్షన్లు ఉండగా అందులో 44322 ఉజ్వల ,55,537 దీపం, 2,66,515 సాధన కనెక్షన్ల కింద వినియోగదారులకు పంపిణీ చేశారు.

**వినియోగదారుల డిమాండ్...**

గ్యాస్ బుకింగ్ ప్రక్రియను సులభతరం చేయాలని, మిస్ కాల్ సర్వీస్‌ను సక్రమంగా నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు. అలాగే సిలిండర్ సరఫరాను సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గ్యాస్ కొరతపై అపోహలు నమ్మొద్దు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

అమెరికా,ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందని జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని అపోహలు సృష్టించి గందరగోళం కలిగించేలా జరుగుతున్న తప్పుడు ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారి లు, నగర పోలీసు కమిషనర్లతో దృశ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గృహ వినియోగదారులకు అవసరమైనంత గ్యాస్ సరఫరా జరుగుతోందని, ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారం వల్ల కృత్రిమంగా కొరత సృష్టించే ప్రయత్నాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం రోజువారీగా సుమారు 72 శాతం బుకింగులు జరుగుతున్నా యని తెలిపారు. అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలో 810 గ్యాస్ పంపిణీ కేంద్రాల ద్వారా సరఫరా జరుగుతోందని మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి ఇరవై తొమ్మిది లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉండగా రోజుకు సుమారు రెండున్నర లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని బాట్లింగ్ కేంద్రాల్లో ఎక్కడా గ్యాస్ కొరత నమోదుకాలేదని తెలిపారు. అపోహలను అడ్డంగా పెట్టుకుని గ్యాస్ నిల్వచేయడం, అక్రమంగా మళ్లించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు ప్రభుత్వం ఏమాత్రం సహించదని హెచ్చరించారు. ఇటువంటి చర్యలపై ఇప్పటివరకు 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అవసరమైతే మరింత కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారి లు, నగర పోలీసు కమిషనర్లకు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా కమాండ్ నియంత్రణ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకొకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకొకసారి మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవద్దని ప్రజలను కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణకు గన్నీలు సిద్ధంగా ఉంచుకోవాలని, ధాన్యం నిల్వ కోసం తగిన స్థలం ఏర్పాటుచేయాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో వరి సాగు విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో సాగునీరు సమయానికి అందిస్తూ పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. వినియోగదారులు ఎలాంటి గందరగోళానికి గురికావద్దని సూచించారు. జిల్లాలో గ్యాస్ నిల్వలు, సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. గ్యాస్ సిలిండర్లను ఉద్దేశపూర్వకంగా నిల్వచేసి అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, మార్కెటింగ్ అధికారి సబిత, ఉద్యాన శాఖ అధికారి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగు, సాగునీటి కొరత లేకుండా చూడాలి

### మొదటి పేజీ తరువాయి..

పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మిర్యాలగూడలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే విషయమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి రిజర్వాయర్లు, తదితర వివరాలన్నింటిని ఇంజనీరింగ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మాట్లాడుతూ వేసవిలో తాగునీటికీ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జూన్ చివరి వరకు ప్రజలకు ఆయా రిజర్వాయర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు అవసరమైనంత నీటిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉదయ సముద్రం ద్వారా నల్గొండ పట్టణానికి, చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు అవసరమయ్యే నీటిని నిలువ ఉంచాలని చెప్పారు. ఇదే సమయంలో ఉదయ సముద్రం కింద సాగవుతున్న పంటల పరిస్థితిలను ఎప్పటి వరకు సాగునీరు అవసరం ఉందో క్షేత్రస్థాయిలో ఇరిగేషన్, రెవెన్యూ ,వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలన్నారు. సాధ్యమైనంత త్వరగా రైతులు ప్రస్తుత పంటలను కోసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితులలో తాగునీటికి సమస్య ఏర్పడకుండా చూడాలని, ఆ విధంగా ప్రణాళిక రూపొందించాలని, సాగర్, ఇతర ప్రాజెక్టుల ద్వారా వచ్చే సాగునీరు, తాగునీటి రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు సమీక్షించి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే మిర్యాలగూడ పట్టణానికి తాగునీరిచ్చే నాగార్జునసాగర్ ప్రాజెక్టు టేలండ్ ను సందర్శించి ఇరిగేషన్ ,తాగునీటి అధికారులతో సందర్శించి నివేదిక ఇవ్వాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కోరారు. ఆయా ప్రాజెక్టుల కింద ఎక్కడైనా భూ సేకరణకు సంబంధించి సమస్య ఉంటే పరిష్కరించాలని ,అలాగే పేమెంట్ లకు సంబంధించిన వివరాలను సైతం సమర్పించాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణకు గుర్తించిన భూములకు సంబంధించి వెంటనే సరిహద్దులను ఏర్పాటు చేయాలని, పెగ్ మార్కింగ్ లేదా కందకాలు తవ్వడం వంటివి చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్పీజీ గ్యాస్ సరఫరా ప్రస్తుత పంటపొలాలకు సాగు నీరు, రబీ సీజన్లో చేపట్టే ధాన్యం సేకరణ పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్లు అధికారులు ఎక్కడ సాగునీరు, విద్యుత్ కొరత కారణంగా పంటలు ఎండిపోకుండా చూడాలని, ఈనెలాఖరు వరకు అత్యంతప్రమత్తంగా ఉండి పంటలను కాపాడాలని, ప్రతి రెండు ,మూడు రోజులకు ఒకసారి ఆయా ప్రాజెక్టుల కింద ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పరిస్థితులను సమీక్షించాలని చెప్పారు. ఇరిగేషన్ అధికారులు లస్కర్ల తో మొదలుకొని అందరు అందుబాటులో ఉండాలని, విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలని, వ్యవసాయం, నీటిపారుదల ,విద్యుత్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. సాగునీరు లేని కారణంగా ఎక్కడ పంటలు ఎండిపోయాయన్న అపవాదు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన తేల్చి చెప్పారు. ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని, గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతో కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. అపోహలను అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షి ంచాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ తోటల సాగు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయా జిల్లాలకు ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఈఅంశంపై సమీక్షించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించేలా చూడాలని కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇరిగేషన్, వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాలు తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుంది

వలిగొండ మార్చి 13 ప్రభాతవార్త :



విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుంది, ఉన్నత స్థానంలో నిలుస్తారు అందుకు విద్యార్థులు నిరంతరం కష్టపడి చదవాలని స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు హాల్ టికెట్స్, పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు విద్యా ద్వారానే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని చదువును ఎక్కడా నిర్లక్ష్యం చేయకూడదని మీయొక్క భవిష్యత్తుకు ఇది మొదటి మెట్టుగా భావించి ముందుకి ఎదగాలని సూచించారు, నేటి సమాజంలో విద్య వల్లనే పేదరికం నిర్మూలించ బడుతుందని, ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా మీ యొక్క విద్యను ముందుకు సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్, ఉపాధ్యాయులు నాగేందర్, సైదారెడ్డి, జి స్వామిరాజు, విజయ నిర్మల, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలు, వోల్టేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

వలిగొండ మార్చి 13 ప్రభాతవార్త:



విద్యుత్ కోతలు వోల్టేజ్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వోల్టేజ్ సమస్యల పైన, అప్రకటిత విద్యుత్ కోతల పరిష్కారం కోసం విద్యుత్ ఎ ఇ కి వినతిపత్రం అందించి అనంతరం స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల విద్యుత్తును అందించాలని, ఎలాంటి కోతలు లేకుండా లో వోల్టేజ్ సమస్యలు లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని, వేసవికాలంలో రైతుల పంటలు ఎండకుండా రైతులను ఆదుకోవాలని అన్నారు. లేని యెడల మండలంలోని అన్ని సబ్ స్టేషన్ ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం యాదవ్, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, సి.ఎన్.రెడ్డి, జిల్లా నాయకులు బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, అశోక్ రెడ్డి, పుల్లయ్య, అంజయ్య, ఆనంద్, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్మర కవయిత్రి శ్రీ మొల్లమాంబ జయంతి

భూదాన్ పోచంపల్లి, మార్చి13, ప్రభాత వార్త:

సంస్కృత రామాయణాన్ని తెలుగులో రచించిన తొలి తెలుగు కవయిత్రి కుమ్మర్ల ఆడపడుచు శ్రీ మొల్ల మాంబ 586 వజయంతిని శుక్రవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాలివాహన సంఘం అధ్యక్షుడు వంగూరి సైదులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ రకంగానైతే మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారు .అదే మాదిరిగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా కవయిత్రి మొల్ల జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు వంగూరి రాజు, గౌరవ అధ్యక్షుడు వంగూరి పెంటయ్య, కుమ్మర సంఘం నాయకులు వంగూరి బాలయ్య, వంగూరి ముత్యాలు ,వంగూరి రాములు ,వంగూరి పాండు, వంగూరి సత్తయ్య, వంగూరి అంజయ్య, వంగూరి రమేష్, వంగూరి క్రాంతి కుమార్ ,వంగూరి శివశంకర్, వంగూరి నరేష్, వంగూరి భారతమ్మ, వంగూరి వనమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి దేవస్థానంలో హుండీల లెక్కింపు

వలిగొండ మార్చి 13 ప్రభాతవార్త :

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం ఉండి లెక్కింపగా 148 రోజులకు గాను 15 లక్షల 92వేల 30 రూపాయలు సమ కూరాయి. దేవదాయ శాఖ సహాయ కమిషనర్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి సల్వాది మోహన్ బాబు, స్థానిక సర్పంచ్ కర్నేకంటి కలమ్మ యాదయ్య, దేవాలయమా ఈ చైర్మన్ కొమ్మిరెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

మోత్కూర్ రూరల్ మార్చి 13 ప్రభాతవార్త

నేటి నుండి ప్రారంభమవు 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని మోత్కూర్ మండల విద్యాధికారి టి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనవిడుదల చేస్తూ మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేశామని నీటి వసతి, బల్లలు, విద్యుత్ సరఫరా కల్పించడం అయిందని తెలిపారు. మోత్కూర్ సెక్రెడ్ హార్ట్ హైస్కూల్లో 248, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో 201, దాచారం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో 55 విద్యార్థుల పరీక్ష వ్రాయుటకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సబ్ ట్రెజరీ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఖదీర్‌కు 14 రోజుల రిమాండ్

మోత్కూరు, మార్చి 13 ప్రభాతవార్త: మోత్కూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి, అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ అకౌంటెంట్ మొహమ్మద్ ఖదీర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. శుక్రవారం నిందితుడు ఖదీర్‌ను నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ విలేకరులకు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి తదుపరి విచారణ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త:



తెలుగు కవయిత్రి కుమ్మర్ల మాతృమూర్తి శ్రీశ్రీశ్రీ కుమ్మర మొల్లమాంబ 586 వ జయంతి సందర్భంగా బీబీనగర్ మండలంలో కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు దేవరుప్పల కూమార స్వామి ఆధ్వర్యంలో పోచంపల్లి చౌరస్తాలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూమార స్వామి మాట్లాడుతూ తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆమె చరిత్ర ప్రతి ఒకరికి తెలియాల్సి ఉందని గుర్తు చేశారు. బీబీనగర్ మండల కేంద్రంలో మొల్లమాంబ విగ్రహ ఏర్పాటు అందరి సహకారంతో ఏర్పాటు చేసుకుందమని కుమ్మరులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కుమ్మరులు రాజకీయంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం మండల నాయకులు దేవరుప్పల రామ్ చందర్, నెల్లుట్ల బాలకృష్ణ, దేవరుప్పల రమేష్, కొలిచెలమే రమేష్, రాము, రజని, దేవరుప్పల శ్రీకాంత్, నెల్లుట్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ యం ఎస్ ఎస్ సి పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు.

**ఆత్మకూర్ ఎం మార్చి 13 ప్రభాతవార్త.** ఆత్మకూర్ ఎం మండలంలో ఆరు ఉన్నత పాఠశాలలో 175 విద్యార్థిని విద్యార్థులు ఈనెల 14 నుండి జులై 15 వరకు జరిగే ఎస్ ఎస్ సి ఆన్లైన్ ఆన్యువల్ ఎగ్జామ్స్ కు ఏ సెంటర్లో పరీక్షలు రాస్తున్న ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించే తట్టు చర్యలు తీసుకున్నామని ఎంఈఓ కే మహాదేవ రెడ్డి విలేకరులు తెలిపారు పరీక్షా సెంటర్లో 10 మంది ఉపాధ్యాయులు చీఫ్ సూపరిండెంట్ డిపార్మెంట్ చీపు ఒకరు పరీక్షలు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు ఉదయం 9:30 కు మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు పగటిబందిగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు విద్యార్థిని విద్యార్థులు 9 గంటల వరకు ఉండాలని సూచించారు

## నేరాలు-దారుణాలు

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

### మండల విద్యాధికారి అంబటి అంజయ్య



**కట్టంగూర్, మార్చి 14, ప్రభాతవార్త.** విద్యార్థులు కష్టపడి విద్యనభ్యసించి తాము చదివిన పాఠశాలకు, తాము నివసించే గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మండల విద్యాధికారి అంబటి అంజయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నారగూడెంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించారు. ఉత్తమంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు స్థానిక సర్పంచ్ కురిమిళ్ళ మల్లేష్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా పి.ఋషి, మండల విద్యాధికారిగా ఎస్.గౌతమి, మండల తహసీల్దారుగా డి.శివ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురిమిల్ల మల్లేష్, ప్రధానోపాధ్యాయులు హామీద్, ఉపాధ్యాయులు దేశపాక కృష్ణ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, మార్చి 13, ప్రభాతవార్త,



కట్టంగూర్ మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన అవుటు లింగయ్య కుమారుడి వివాహానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి వెంట కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డే సైదిరెడ్డి, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్, సర్పంచులు బెల్లి సుధాకర్, వడ్డే మాధవి సైదిరెడ్డి, ఇప్పలపల్లి అనిత శ్రీనివాస్, పెద్ది మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు మంగదుడ్ల వెంకన్న, వనస సైదులు, బీరెల్లి ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జానీ పాషా, చౌగోని జనార్ధన్ గౌడ్, పోగుల నరసింహ, వడ్డే ఏసి సైదిరెడ్డి, అంతటి శ్రీనివాస్, రాచకొండ యాదయ్య, కళ్లెం నాగేశ్వరరావు, అంతటి నగేష్, పోగుల అంజయ్య, ఏకుల సైదులు, సత్యనారాయణ చారి, గాదెపాక కన్నయ్య, పులిగిల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 144 సెక్షన్ అమలు

### కట్టంగూర్, ఎస్సై మునుగోటి రవీందర్

**కట్టంగూర్, మార్చి 13, ప్రభాతవార్త.** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ సందర్భంగా మండల కేంద్రంలో ఈ నెల 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 144వ సెక్షన్ విధించినట్లు కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శుక్రవారం మునుగోటి రవీందర్ ఒక ప్రకటన లో తెలిపారు. టెన్త్ పరీక్షల దృశ్య 144 సెక్షన్ అమలు చేయాలని స్థానిక తహసిల్దార్ పుష్పలత ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ సెక్షన్ ను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణ రోజున స్థానిక జిరాక్స్ సెంటర్లు మధ్యాహ్నం రెండు గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాలతో పాటు స్థానికంగా ఎక్కడ ప్రజలు గుమికూడి ఉండరాదని పేర్కొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు కత్రం యంగ్ ఇండియా స్కాలర్ షిప్

**అనంతగిరి మార్చి 13 ప్రభాత వార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థుల కోసం కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కత్రం శ్రీకాంత్ రెడ్డి స్కాలర్ షిప్ ని ప్రకటించారు.ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే కత్రం విద్యా చేయూత పేరుతో ఆర్థికంగా వెనుకబడిన ఎంబీబీఎస్,ఐఐటి,ఎన్ఐటి విద్యార్థులకు ఫీజు సహాయం అందిస్తుండగా తాజాగా ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కత్రం యంగ్ ఇండియా మెరిట్ స్కాలర్ షిప్ పేరుతో ఒక స్కాలర్షిప్ కార్యక్రమాన్ని ప్రకటించారు.ఈ స్కాలర్షిప్ కోదాడ నియోజకవర్గంలో పూర్తిగా జడ్పీహెచ్ఎస్ స్కూల్స్లో చదివే విద్యార్థుల కోసమే ఉద్దేశించి అమలు చేయనున్నారు.స్కాలర్షిప్ లో భాగంగా పదో తరగతి వార్షిక పరీక్షల్లో కోదాడ నియోజకవర్గస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.25వేల రూపాయల స్కాలర్ షిప్ అందించనున్నారు.అలాగే నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రతి మండలం నుంచి టాప్ 5 ర్యాంకర్లను ఎంపిక చేసి వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు స్కాలర్షిప్ అందించనున్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

## రామాలయ స్థల దాతగా మాజీ సర్పంచ్ దంపతులు

**అనంతగిరి మార్చి 13 ప్రభాత వార్త:**



కన్న తల్లిదండ్రులు,పుట్టిన ఊరు నాకేమిచ్చిందని నిట్టూరుస్తున్న ఈ రోజుల్లో కన్నవారు గౌరవం తెచ్చే విధంగా బ్రతకాలి.పుట్టిన ఊరుకు చేతనైయినంత వరకు సాయం చేయాలనే అనే దృఢ సంకల్పంతో మాజీ సర్పంచ్ భానోత్ వెంకటేశ్వర్లు ముందుకు సాగుతున్నారు.గ్రామంలో కోదండరామ స్వామి దేవాలయానికి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యుల సహకారంతో 70లక్షలు విలువ చేసే వ్యవసాయ భూమిని విరాళంగా అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.గ్రామం ఆధ్యాత్మికత వైపు అడుగులు ముందుకు వేయాలనే లక్ష్యంతో దేవాలయానికి స్థలం విరాళంగా ఇచ్చానని,మున్ముందు అమ్మానాన్నల జ్ఞాపకార్థంగా సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.కోదండరామస్వామి ఆశీస్సులతో సర్పంచ్ గా ఐదు ఏండ్లు గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాకుండా ప్రశాంతవంతమైన వాతావరణంలో పాలన అందించానని అన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**మునగాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**



మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన పెద్ది భిక్షపతి గౌడ్ గుండెపోటు తో మరణించడం తో జడ్పీ హెచ్ఎస్, నర్సింహుల గూడెం హైస్కూల్ క్లాస్మేట్స్ మిత్రులు బిక్షపతి దశదినకర్మ సందర్భంగా నివాసంలో తల్లి జానకి రాములమ్మకు శుక్రవారం 21,500 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిక్షపతి అకాల మరణం బాధాకరమన్నారు. బిక్షపతి తోటి వారికి సహాయ సహకారాలు అందించడంలో ముందంజలో ఉండే వారన్నారు.ఈ కార్యక్రమం లో క్లాస్మేట్ మిత్రులు పందిరి రవీందర్ రెడ్డి, ఉయ్యాల నరసయ్య, కొప్పుల రవి, జె, సైదులు, చిట్యాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**మునగాల ,మార్చి 13, ప్రభాతవార్త**

:నేటి నుంచి జరగబోయే పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 349 మంది విద్యార్థిని విద్యార్థులు పది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. మండల కేంద్రం లో స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 109 మంది, (టి ఎస్ ఎం ఎస్) తెలంగాణ ఆదర్శ పాఠశాల పాఠశాలలో 240 మంది విద్యార్థులకు జరుగు తెలుగు పరీక్షల పర్యవేక్షణ కు ఇద్దరూ చీఫ్ సూపరెంట్లు, మరో ఇద్దరూ డి ఓ అధికారులు, 19 మంది యూనిస్ లెటర్స్ తో విద్యార్థులకు పరీక్షలు నిర్వహణలో విధులు నిర్వహించినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందు హాల్ టికెట్ తో విద్యార్థినీ విద్యార్థులు హాజరుకావాలని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం

**నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త**

:నేటి నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు సిద్ధం చేశారు. శుక్రవారం ఎంఈఓ వనం సత్యనారాయణ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. బాలుర ఉన్నత పాఠశాలలో 119 మంది విద్యార్థులు బాలికల ఉన్నత పాఠశాలలో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇన్విజిలేటర్లకు నిర్వహించిన సమావేశంలో సిఎస్, డి వో లు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా సమయం ముగిసిన తర్వాతే కేంద్రాలను తెరవాలని సూచించారు. మండలంలోని కేజీబీవీ, గురుకుల పాఠశాల, సిరిపురం, తెల్లబెల్లి, కాగిత రామచంద్రపురం, కరివిరాల మోడల్ స్కూల్, రామాపురం ఉన్నత పాఠశాలల విద్యార్థులు నడిగూడెంలో పరీక్షలు రాయనున్నారు. కేంద్రాల్లో విద్యుత్తు, తాగునీటి సౌకర్యం కల్పించారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరు. పరీక్షా కేంద్రాల వద్ద ఆంక్షలు విధించారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త**

:మండలంలోని రామాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ హోదాలలో ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివరించిన తీరు ఆకట్టుకుంది. ఆయా హోదాల్లో చక్కగా విధులను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో రాణించాలని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోపయ్య, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని తనిఖీ చేసిన పశు వైద్యాధికారి

**నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త :**



మండలంలో నిర్వహిస్తున్న సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పశువైద్య శిబిరాలను శుక్రవారం జిల్లా పశువైద్యాధికారి బి. శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. ఆవులు, గేదెలలో టీకాల ప్రాముఖ్యత, పాల ఉత్పత్తి కి, జీవాల ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో వివరించారు. సీజనల్ వ్యాధులు రాకుండా రైతులు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు. 30 ఆవులు, 76 గేదెలకు సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు అఖిల, రవికుమార్ ,సిబ్బంది కరుణాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, రమణమ్మ, గోవర్ధన్, తేజ పాల్గొన్నారు.

## ప్రవేశాలకు మండల స్థాయి సెలక్షన్స్

**నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త**

: రాష్ట్రంలోని హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్, హనుమకొండ స్పోర్ట్స్ స్కూల్స్ లో నాల్గవ తరగతిలో ప్రవేశాలకు సంబంధించి మండల స్థాయి సెలక్షన్స్ ఈనెల 16న నడిగూడెంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వనం సత్యనారాయణ తెలిపారు. ఎంపిక చేసిన 9 అంశాలలో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 28 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు జరుగు జిల్లా స్థాయి ఎంపికకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులు సెలక్షన్స్ కు హాజరు కావాలని కోరారు.




## రెండు బీరువాలు బహుకరణ

**నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త :**

నడిగూడెం కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు పందిరి వెంకటరెడ్డి తల్లి దండ్రులైన పెదరామచంద్రారెడ్డి, లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా స్థానిక శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 20 వేలు రూపాయలు విలువగల రెండు బీరువాలు శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేశానని, ఈ పాఠశాలతో తన అనుబంధాన్ని వ్యక్త పరిచారు. పాఠశాల ప్రాధోపాధ్యాయులు మసరం శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు దాత వెంకట్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, మిరాజుద్దీన్ ,యం డి మోలాన ,కత్తి వెంకటేశ్వర్లు, అహల్యాదేవి ,బి వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, నవీన్, పర్వతాలు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

**నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త :**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు శుక్రవారం ముగిశాయి. ఫిబ్రవరి 24న ప్రారంభమైన పరీక్షలు మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయి. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రాలలో పరీక్షలు జరిగాయి. శుక్రవారం కెమిస్ట్రీ ద్వితీయ సంవత్సరం పరీక్ష ముగియడంతో రెగ్యులర్ పరీక్షలు పూర్తయ్యాయి. ప్రతిరోజు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఇంటర్ బోర్డు స్క్వాడ్ బృంద సభ్యులకు కూడా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరుతెన్నులు పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ముగిశాయి.

## బొజ్జగూడెం తండా శ్రీ కోదండరామ స్వామి ఆలయ కమిటీ

**అనంతగిరి మార్చి 13 ప్రభాత వార్త**



:మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామ శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీనీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చైర్మన్ గా ధారావత్ రమేష్,వైస్ చైర్మన్ గా ధారావత్ లచ్చిరాం,ట్రెజరీగా గుగులోతు రవి,కార్యదర్శిగా ధారావత్ ఠాగుర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులుగా ధారావత్ శంకర్ (మేస్త్రి),భూక్యా మత్రు,ధారావత్ సుక్యా,ధారావత్ సైదులు,మండాన్ బాబు,మండాన్ బాలాజీ,భానోత్ రాజేష్,ధరావత్ సైదులు,భానోత్ సైధా,ధారావత్ బాలాజీ,ధారావత్ సూక్యా,గుగులోతు వస్రాం,ధారావత్ వెంకట్రాం,గుగులోతు హరియా,ధారావత్ వీరన్న,ధారావత్ రాజీవ్,ధారావత్ రామ,భానోత్ కీసు,ధారావత్ కృష్ణా,ధారావత్ వినోద్,భానోత్ రెడ్యా,ధారావత్ నాగేంద్ర,ధారావత్ రాంకోటి,వాంకడోతు గొబ్రీ,ధారావత్ శేఖర్,ధారావత్ రాంప్రసాద్,ధారావత్ రాము,మాళి తులసిరాం,ధారావత్ రామోజీ,భానోత్ హరియ లను ఎన్నుకున్నారు.ఈ చైర్మన్ ధారావత్ రమేష్ మాట్లాడుతూ కోదండరామస్వామి ఆశీస్సులతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రానున్న సీతారామచంద్రస్వామి కల్యాణం కమిటీ సభ్యుల సహకారంతో అంగరంగవైభవంగా నిర్వహిస్తామని అన్నారు.అదేవిధంగా సుమారు70 లక్షల విలువ చేసే 12 కుంటల స్థలాన్ని ఆలయం కోసం దానం చేసిన ఆలయ స్థల దాత మాజీ సర్పంచ్ భానోత్ వెంకటేశ్వర్లు లక్ష్మిభాయి దంపతులు,వారి కుటుంబ సభ్యులకు ఆయన కమిటీ తపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## చెస్ ఆటతో చదువుపై ఏకాగ్రత పెరుగుతుంది : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**గుర్రంపోడు, మార్చి 13, ప్రభాతవార్త:**

చెస్ ద్వారా చదువుపై ఏకాగ్రత, చురుకుదనం, దృష్టి పెరుగుతాయని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం, కొప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెస్ బోర్డులను పంపిణీ చేశారు . విద్యార్థులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెస్ ఒక ఆట మాత్రమే కాదని, దీని ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని అన్నారు. గతంలో రాజులు ఈ ఆటను ఆడేవారని, దీని ద్వారా రాజనీతి, విజ్ఞత పెంపొందుతాయని, ఇండియాలోనే పుట్టిన ఈ ఆట ప్రస్తుతం దేశ, విదేశాల్లో ఆడుతున్నారని, ఎత్తులు పై ఎత్తులు వేసే విధానం ఈ ఆటోలో నేర్చుకోవచ్చని, దీంతోపాటు ముఖ్యంగా విద్యార్థులు ఈ ఆటను ప్రాక్టీస్ చేయడం వల్ల చదువులో కూడా ఏకాగ్రత వస్తుందని, చురుకుగా ఉంటారని అన్నారు. భారతదేశంలో గ్రాండ్



మాస్టర్ విశ్వనాథ ఆనంద్, అర్జున్ లాంటివారు చెస్ ఆట వల్ల విశ్వవిఖ్యాతి సాధించారన్నారు. సెల్ ఫోన్ ను దూరం పెట్టి ఇలాంటి ఆటలపై దృష్టి సారిస్తే మెదడు చురుకుగా పనిచేస్తుందని, నైపుణ్యాల అభివృద్ధి చెందుతాయి అన్నారు. కోప్పోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను బాగా రాసి నూటికి నూరు శాతం ఉత్తీర్ణులవడమే కాకుండా 10 కి 10 జీపిఎస్ సాధించాలని చెప్పారు. పదవ తరగతి అన్నింటికీ ప్రామాణిక్యమైనప్పటికీ ప్రస్తుతం ఉద్యోగాల పరిధి మారిపోయిందని, అందువల్ల కష్టపడి చదివి వృద్ధిలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బిక్షపతి, చెస్ బోర్డుల దాత అభిరామ్, సర్పంచ్ మారపాక శంకర్ , ఉపసర్పంచ్ అయితగోని వెంకటేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నోముల యాదగిరి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వపరి పాలన దినోత్సవం



**పెద్దవూర మార్చి 13 ప్రభాతవార్త**

మండలంలోని పొట్టి వాణి తండా ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరి పాలన దినోత్సవంను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులు గా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో విధులు, బాధ్యతల పట్ల అవగాహన అవగాహన పెరిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలనే పట్టుదల పెరుగుతుందన్నారు. స్వపరిపాలన లో మండల విద్యాధికారి గా హర్షకుమారి, ఎమ్మెల్యేగా కిషోర్, ప్రధానో పాధ్యాయులు గా వంశీ, ఉపాధ్యాయులు గా అంజలి, ఊహబాయ్, దివ్య, మల్లేశ్వరి, మధుశ్రీ. మధుమతి, హిమతేజ తనుశ్రీ దినేష్ విగ్నేష్ విద్యార్థులు పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. స్వపరి పాలనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కమిటీ చైర్మన్ రమావత్ విజయదశ్రు ఉపాధ్యాయుల వెంకటేశ్వర్లు, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పది పరీక్షలు ప్రారంభం: ఎంఈఓ

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 13:**

మండల కేంద్రంలో నేటి నుండి పది పరీక్షలు ప్రారంభం కావడంతో అందుకు పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అనుముల మండల విద్యాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించనున్నట్లు, ఫిజికల్ సైన్స్ బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు ఉంటాయని తెలిపారు హాలియాలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, కృష్ణవేణి హై స్కూల్ , సెయింట్ జాన్స్ కేరళ మోడల్స్ స్కూల్ (ట్రెం స్కూల్), నిర్మల స్కూల్లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. 808 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక సూపరిండెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఉంటారు 52 మంది సిబ్బంది ని నియమించినట్లు వీరికి జిల్లా స్థాయిలో, డివిజన్ స్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులందరూ పరీక్ష రోజు పరీక్షా కేంద్రానికి పరీక్షా సమయానికంటే ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి వెంట సెల్ ఫోన్ గాని ఎటువంటి ఎలక్ట్రాని క్ వస్తువులను గాని తీసుకురాకూడదని పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షలు రాసే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షలను పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖ అధికారుల సహకారంతో పరీక్షలను సజావుగా నిర్వహించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## నాగిరెడ్డి సేవలు మరువలేనివి :

**గుర్రంపోడు, మార్చి 13, ప్రభాతవార్త :**



గుర్రంపోడు మండలం వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మేకల నాగిరెడ్డి సేవలు మరువలేమని బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం వద్దిరెడ్డిగూడెంలో జరిగిన నాగిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. నివాళులర్పించారు. బి ఆర్ఎస్ పార్టీకి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు ఉపసర్పంచ్ మేకల కోటిరెడ్డి, కూనూరు సైదిరెడ్డి యాగంటి నారాయణ పాల్గొన్నారు

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకుసర్వం సిద్ధం.....




**. చండూరు, మార్చి13, ప్రభాతవార్త:**

నేడు జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండూరులో మూడు పరీక్షా సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్, సన్ షైన్ పాఠశాల సెంటర్లలో మొత్తం విద్యార్థులు 628 విద్యార్థులు హాజరు అవుతున్నట్లు. అందులో అమ్మాయిలు 336, అబ్బాయిలు 292మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలకు సంబంధించి మూడు సెంటర్లలోనూ చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఇన్విజిలెటర్లతో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా పరీక్షలు సజావుగా జరగాలని సూచనలు చేసి, ప్రభుత్వం సూచనల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

## కవయిత్రి మొల్లమాంబా జయంతి వేడుకలు

**కొండమల్లేపల్లి, మార్చి13, ప్రభాతవార్త:**

దేవరకొండ నియోజకవర్గం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొల్లమాంబా జయంతి వేడుకలు కొండమల్లేపల్లిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి కిరణ్, మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి ఎల్లయ్య, నీలకంఠం రాములు, ఏరుకొండరాములు, బొడ్డుపల్లి మల్లయ్య, తోటపల్లి వెంకటయ్య, సిలివేరు శ్రీధర్, బొడ్డుపల్లి మల్లికార్జును, నెల్లికంటి గోపి, తోటపల్లి వెంకటేష్, తోటపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి రామకృష్ణ, వెంకటాపురం నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్షేత్రస్థాయి అవగాహన




**త్రిపురారం, మార్చి 13. ప్రభాతవార్త:.**

విద్యార్థులు విద్యతో పాటు పలు ప్రభుత్వ సేవలు, సామాజిక అంశాలను తెలుసుకోవడం ముఖ్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. హనుమ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దుబ్బాక్వార్టర్స్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, వివిధ ప్రభుత్వ శాఖ కార్యాలయాలు సందర్శింప చేసి విద్యార్థులకు స్థానిక సంస్థలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా బంకమట్టితో ఇటుకల తయారీ విధానం, నీటితో విద్యుత్ తయారీ తదితరం లపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్యా కమిటీ చైర్మన్ నాంచారమ్మ, ఉపాధ్యాయులు ఎల్. వెంకట్రాం, సి. హెచ్. శివశంకర్ జి. రమేష్ పాల్గొన్నారు.

## అనుముల తహసిల్దారుగా చంద్ర రావు

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 13:**



అనుముల మండలం నూతన తహసిల్దారుగా బి. చంద్ర రావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. చంద్ర రావు మూసి రివర్ ఫ్రంట్ హైదరాబాద్ నుంచి బదిలీపై అనుములకు వచ్చారు. ఈ సందర్భంగా రెవిన్యూ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## కార్యకర్తకు గుత్తా అమిత్ రెడ్డి ఆర్థిక సాయం

**గుర్రంపోడు , మార్చి 13, ప్రభాతవార్త**

:కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మరోసారి నిరూపించారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, వార్డు సభ్యుడు పగిళ్ల రమేష్‌కు ఆయన భరోసానిచ్చారు. గత కొంతకాలంగా మోకాలి నొప్పితో బాధపడుతున్న పగిళ్ల రమేష్, ఇటీవలే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుత్తా అమిత్ రెడ్డి గారు వెంటనే స్పందించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్న రమేష్‌తో అమిత్ రెడ్డి గారు ఫోన్‌లో స్వయంగా మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, "ఏమీ కాదు, ధైర్యంగా ఉండండి" అని మనోధైర్యాన్ని నింపారు. రమేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రమేష్‌కు అమిత్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పగిళ్ల రమేష్ లాంటి నిబద్ధత గల కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టమైన హామీ ఇచ్చారు. తమ నాయకుడు ఫోన్ చేసి మాట్లాడటంతో పాటు ఆర్థికంగా ఆదుకోవడం పట్ల రమేష్ కుటుంబ సభ్యులు మరియు స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఖినల్లగొండ గుత్తా యువ సైన్యంఖి ప్రతినిధులు పాల్గొని, అమిత్ రెడ్డి గారి తరపున రమేష్‌కు అండగా నిలిచారు.

# యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలి

**మునుగోడు మార్చి 13 ప్రభాత వార్త**

ఈ నెలలో జరగనున్న రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని, నిరుద్యోగ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని మునుగోడు ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, శాసనమండలీ సభ్యులు నేలికంటి సత్యం కి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కల్వకుంట్ల గ్రామంలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజన రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఉన్నానని ఈ బడ్జెట్ సమావేశాల్లో ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం యువజన రంగానికి నిధులు కేటాయించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. యూత్ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని, నిరుద్యోగ యువతకు 4000 నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కోరారు. అలాగే



కల్వకుంట్ల గ్రామంలో గత కొద్ది సంవత్సరాలుగా ప్రధానమైన సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని ఆ సమస్యలను పరిష్కరించాలని 9 డిమాండ్లతో కూడిన కాపీని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కి అందజేయడం జరిగింది. ముఖ్యంగా బస్సు సౌకర్యం, పక్క గ్రామాల లింకు రోడ్లు, గ్రామంలో డ్రైనేజీ మరియు సిసి రోడ్లు, నూతన అంగన్వాడి, గ్రామపంచాయతీ భవనం, వాగుపై వంతెన నిర్మాణాలను చేపట్టి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి ఈ బడ్జెట్లో నిధులు కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి చేయూతని ఇవ్వాలని కోరారు. గ్రామాలలో యువకులు ఉపాధి లేక ఉద్యోగాలు లేక చెడు వ్యసనాలకు దగ్గరవుతూ వారు సాధించాలన్న లక్ష్యాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఈ సమస్యలపై శాసనసభ, శాసనమండలిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ గార్లు గళం విప్పి మాట్లాడాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేస్తున్నటువంటి అంశాలను, ప్రజావ్యతిరేక విధానాలపై అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలని వారి విధానాలను ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొడ్డుపల్లి నరేష్, మండల నాయకులు కట్ట ఆంజనేయులు, బొల్ల నవీన్, బొందు శివ, కుక్కల మహేష్, బయ్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పిరేషనల్ టాయిలెట్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన

**చండూరు, మార్చి13, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా శుక్రవారం పట్టణ ప్రజలకు, అవసరాల నిమిత్తం ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజల సౌకర్యార్థం కొత్త అస్పిరేషనల్ టాయిలెట్ ఏర్పాటుకు చండూరుమెయిన్ సెంటర్‌లో నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రతి



కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తున్నామని, ఇలాంటి అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వివిధ గ్రామాలనుండి వస్తున్న ప్రజల అవసరాల మేరకు చండూరు సెంటర్‌లో కొత్త ఆస్పిరేషన్ టాయిలెట్లను నిర్మిస్తున్నామని, అదేవిధంగా త్వరలో బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములలో మున్సిపల్ కమిషనర్ ఎల్ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, బుషిపాక వాసు, సామ సుజాత యాదవరెడ్డి, జెల్ల ధనమ్మశీను, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, వార్డు ఆఫీసర్స్ జి. రావులు, సాయిరామ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో వివాహ వార్షికోత్సవ సంస్కారం

**కొండమల్లేపల్లి, మార్చి13, ప్రభాతవార్త:**

హిందువులు ఆచరించే ప్రతి పూజలో యజ్ఞ యాగాలలో ఆరోగ్యం, ఆనందం, సత్ప్రవర్తన దాగి ఉందని వింజమూరు చంద్రమోళి అన్నారు. హైదరాబాద్ రోడ్డులోని ఎస్వీ కాంప్లెక్స్‌లో గల ప్రజ్ఞాపీఠ్ వద్ద అఖిల విశ్వ గాయత్రి పరివార్ శాంతి కుంజ్ హరిద్వార్ వారు కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన దాచేపల్లి వసంత వెంకటేశ్వర్లు వివాహ వార్షికోత్సవ సంస్కారాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు కుండీల గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించారు. నిర్వాహకులు వింజమూరు చంద్రమోళి మాట్లాడుతూ పాశ్చాత్య పోకడలు పోకుండా మన హిందూ సంప్రదాయం ప్రకారం జన్మదిన సంస్కారం, వివాహ సంస్కారం నిర్వహించుకోవాలన్నారు. హిందూ



సంప్రదాయంలో నిర్వహించే ప్రతి పూజలో ఆరోగ్యం దాగి ఉందన్నారు. భార్య భర్తలు రెండు శరీరాలు ఒకే ప్రాణమై జీవించాలన్నారు. భార్యతో భర్త సత్ప్రవర్తనతో అభిప్రాయ బేదాలను, పొరపాట్లను శాంతితో పరిష్కరిస్తానని ఎవరి ఎదుట భార్యను అవమానపరచనని ప్రతిజ్ఞ చేయించాడు. అలాగే భార్య కూడా భర్తకు అనుకూలవతియై ఉండాలని స్వచ్ఛమైన ప్రేమానురాగాలు గల సద్గుణురాలై భర్తకు కుటుంబ సభ్యులకు సేవ చేసే గుణం కలిగి ఉండాలన్నారు. దంపతులకు పూలమాలలు వేయించి యజ్ఞం చేయించి రెండు దీపాలను ఒకటిగా వెలిగించి పుష్పాలతో ఆశీర్వదించారు. మాతా గాయత్రీ దేవి, భగవాన్ పండిత రామ శర్మ ఆచార్య, భగవతీదేవి శర్మల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని ఆశీర్వదించారు. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మారం వెంకన్న ప్రసన్న, వాసు, ఏరుకొండ రాము, యాద వరలక్ష్మి ్మ ధనుంజయ, దుండిగళ్ల వెంకటేశ్వర్లు, నడ్డి శంకర్, గాజుల వాణి, మంజుల, కృష్ణ, వేణు, నాగార్జున రెడ్డి, కొప్పెర చంద్రమోళి, గిరి, నాగమణి, నందిని, పాల్గొన్నారు

# ఇటుక బట్టీలను సందర్శన పిల్లలను బడులలో చేర్పించాలి

## .న్యాయసేవాధికార సంస్థ

**నాంపల్లి, మార్చి13, ప్రభాతవార్త:**

నాంపల్లి మండలంలోని పసునూరి గ్రామంలో ఎల్‌విఎం, ఎల్ఎన్ఎస్ బ్రిక్స్ ఇండస్ట్రీని, దేవత్‌పెల్లి గ్రామంలోని బ్రిక్స్ ఇండస్ట్రీని గౌరవ జిల్లా జడ్జి, చైర్మన్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఎం. నాగరాజు ఆదేశాల అనుసారం శుక్రవారం దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జ్‌తోపాటు న్యాయ సేవాసంస్థ చైర్ పర్సన్ కే. అనిత రెవిన్యూ, లేబర్, ఎడ్యుకేషన్, సిడబ్ల్యుసి, పోలీస్ డిపార్ట్మెంట్‌వారితో కలిసి తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ కు చెందిన కార్మికుల పిల్లలతో, వారి తల్లిదండ్రులతో ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడి, ఇటుకబట్టి యజమానులకు తగు సూచ న లు ఇచ్చారు. చిన్న పిల్లలతో పనులు చేయించవద్దని, అలా చేయడంవల్ల శిక్షార్హులవుతా రని తెలిపారు. పిల్లలను బడులను చేర్పించే విధం గా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అనిత ఆదేశా లమేరకు అధికారులు వెంటనే ఇకబట్టిలో ఉన్న కార్మికుల చిన్నారులను దగ్గరి గ్రామాల్లో ఉన్న పాఠశాలలో అడ్మిషన్స్ ఇచ్చి పాఠశాలకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

# మునుగోడు వార్త

## ముగిసిన ఇంటర్ వార్షిక పరీక్షలు.

**మర్రిగూడ, మార్చి 13, ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ ద్వితీయ వార్షిక పరీక్షలు మార్చి 13 తో ముగిశాయి. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేయగా జరిగిన వార్షిక పరీక్షలో 652 మంది విద్యార్థి విద్యార్థినులు సద్వినియోగం చేసుకున్నారు. శుక్రవారం పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో విద్యార్థి విద్యార్థులు ఒకరికొకరు అలింగనాలు చేసుకుంటూ టాటాలు, బై బైలు, చెప్పుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.

## స్నేహితుని కుటుంబానికి అండగా...



**మర్రిగూడ, మార్చి 13, ప్రభాతవార్త :**

మండలంలోని దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన జంపాల నాగరాజు ఇటీవల అనారోగ్యానికి గురై మరణించగా, ఇంటి పెద్దను కోల్పోయి కుటుంబం ఇబ్బందుల్లో ఉండడంతో విషయం తెలుసుకున్న తోటి పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే అండగా నిలిచారు. తమంత కలిసి సమకూర్చిన 50 వేల రూపాయల నగదును శుక్రవారం నాగరాజు భార్యకు అందించారు. స్నేహితుని మరణం తమను ఎంతగానో కలచి వేసిందని , తమ వంతుగా ఆ కుటుంబానికి సహాయం అందించాలని నిర్ణయించుకొని ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనమాల మహేష్, చిత్రపు గణేష్, దాసరి అశోక్, మెట్టు రమేష్, దామర మధు, నారెడ్డి రఘు మా రెడ్డి, జోగ్రిగల వెంకట్, సిరాగోని వెంకట్, జంపాల చంద్రశేఖర్, మూడవత్ శ్రీను, నాగేష్, దామర సైదులు పగిళ్ల రామకృష్ణ ,మరియు ఇతర వారి యొక్క టెన్త్ క్లాస్ ఫ్రెండ్స్ ఇందులో పాల్గొన్నారు

## ఈనెల 15న శ్రీ బుగ్గ లక్ష్మినరసింహస్వామి రథోత్సవం

**మర్రిగూడ, మార్చి 13, ప్రభాతవార్త:**

మండలంలోని అజిలాపురం గ్రామపరిధిలో ఉన్న శ్రీ బుగ్గ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవ జాతర సందర్భంగా ఈనెల 15న రథోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ ఏడ దొడ్ల వెంకటరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం నుండి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించబడు కార్యక్రమాలను అదేవిధంగా రథోత్సవంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చండూరురూల్, మార్చి13, ప్రభాతవార్త:**



చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన బోయపల్లి మహేష్ ఇటీవల బైక్ ఆక్సిడెంట్‌లో కాలుకు ఆపరేషన్ అయి ఇంటిలోనే ఉంటున్న విషయాన్ని గుణగంటి లింగస్వామి ద్వారా తెలుసుకున్న టిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకటరామ్‌రెడ్డి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పర్వతం మహేష్, ఫౌండేషన్ సభ్యులు గిరి శివ, చిలువేరు మహేష్, చెడుబుద్ధి వెంకన్న, ముంగళపల్లి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సైన్స్ కాలేజీలో శ్రమదానం...

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 13




ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక సైన్స్ కాలేజీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-2 ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పరిసర ప్రాంతాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, పూల మరియు పండ్ల మొక్కలకు పాదులు చేసి ఆవరణను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. వసంత పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సమాజ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మాథమాటిక్స్ విభాగాధిపతి డా. జి. ఉపేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. ఏ. శ్రీనివాస్, అధ్యాపకులు డా. ఎన్. కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే బోధనేతర సిబ్బంది మధుకుమార్, లలిత, పాండు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళాశాల ఆవరణను శుభ్రపరిచారు.

## నార్కెట్పల్లిలో అక్రమంగా వినియోగిస్తున్న డోమెస్టిక్ సిలిండర్ల స్వాధీనం

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 13



నార్కెట్పల్లి పట్టణంలో గృహ అవసరాల కోసం వినియోగించాల్సిన డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగిస్తున్న వారిపై అధికారులు దాడులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ మరియు టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని పలు హోటళ్లు, బేకరీలు మరియు చికెన్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించగా మొత్తం 20 డోమెస్టిక్ సిలిండర్లు అక్రమ వినియోగంలో ఉన్నట్లు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యాపారులపై 6(ఏ ) కింద కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో నల్గొండ సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ దీపక్, నకిరేకల్ డిప్యూటీ తహసిల్దార్ జ్యోతి, మిర్యాలగూడ డిప్యూటీ తహసిల్దార్ ఆర్.సైదులు, నాంపల్లి ఆర్ఐ సైదులు, నల్గొండ ఆర్ఐ కుమార్ రెడ్డి మరియు సంబంధిత జీపీటీలు పాల్గొన్నారు. గృహ వినియోగానికి కేటాయించిన సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన సర్పంచ్ భరత్

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 13** నార్కెట్పల్లి పట్టణానికి చెందిన బొబ్బిలి శ్రవణ్.నూతన గృహప్రవేశం మరియు పూజ కార్యక్రమంలో నార్కెట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ జేరిపోతుల భరత్ కుమార్. పాల్గొని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ సందర్భంగా గృహప్రవేశ శుభకార్యాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తూ, వారి ఇంటిలో ఎల్లప్పుడూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్య సమృద్ధులు నెలకొని ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఫోరంలో జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి. ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి. పుల్లెంల అచ్చులు. వడ్డే గోని రామలింగం. మెడబోయిన శ్రీనివాసులు. యానాల భాస్కర్ రెడ్డి. వాడి జిల్లా మహేష్. వాజి అలీ. నరసింహ. స్ కే సమ్మ ద్. సిల్వేరు రమణ. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటినుండి పదవ తరగతి పరీక్షలు

**చిట్యాల, మార్చి 13, ప్రభాతవార్త**

రేపటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ సైదా నాయక్ తెలిపారు. మండల వ్యాప్తంగా పరీక్షల నిర్వహణ కోసం అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ఈ పరీక్షలకు మండల వ్యాప్తంగా 417 విద్యార్థులు హాజరుకానున్నారు, 238 మంది బాలురు, 179 మంది బాలికలు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 221 మంది, ప్రైవేట్ పాఠశాలల నుండి 196 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం మండలంలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. చిట్యాల గ్రీన్ గ్రోవ్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, న్యూ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో మూడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలలో మొత్తం 34 మంది సిబ్బందిని నియమించారు అందులో 28 మంది ఇన్విజిలేటర్లు ఆరుగురు టీఎస్ బి ఒ లు ను నియమించారు. ప్రభుత్వ సూచనల మేరకు ఐదు నిమిషాల ఆలస్యంతో పరీక్ష కేంద్రానికి అనుమతి ఇస్తున్నట్లుగా వెల్లడించారు.

## దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వాలి

**చిట్యాల, మార్చి 13, ప్రభాతవార్త**




రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా వృద్ధాప్య పెన్షన్ల కోసం,వితంతు పెన్షన్ల కోసం, అదేవిధంగా వికలాంగ, ఒంటరి మహిళల గీత కార్మికులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు పింఛన్లు రాక ఎదురుచూస్తున్న అభ్యర్థులు కు ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగా పింఛన్లు పెంచి విడుదల చేయాలని సిపిఐ చిట్యాల మండల కార్యదర్శి ఎండి అక్బర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పింఛన్లు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్లు విడుదల చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 13



నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా"ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బందితో కలిసి గ్రామంలోని దుకాణాలు, ప్రధాన కూడళ్లలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని వ్యాపారులు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి దుకాణానికి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించి, ప్రత్యామ్నాయంగా పర్యావరణానికి అనుకూలమైన వస్తువులను వినియోగించాలని సూచించారు. సర్పంచ్ నేతగాని కృష్ణయ్య, ఎంపీఓ సుధాకర్ పాల్గొని గ్రామ ప్రజలను పరిశుభ్రతపై చైతన్యపరిచారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నన్నూరి రవీందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజ సేవలో యువత పాత్రఎంతో ముఖ్యమైనది

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 13** మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో"ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం భాగంగా స్వచ్ఛంద విద్యార్థులు యూనివర్సిటీ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్యాంపస్లో చెత్తను తొలగిస్తూ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. సి.హెచ్. సుధారాణి పాల్గొని విద్యార్థులను అభినందించారు. సమాజ సేవలో యువత పాత్ర ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం అధికారులు మారేష్, మోనిక, ఆదిలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

**చిట్యాల, మార్చి 13, ప్రభాతవార్త**



చిట్యాల గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొలను దశ రెడ్డి భార్య పుష్పలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దశదినకర్మ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్ పుష్పలత చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అరవ వార్డు కౌన్సిలర్ జెరిపోతుల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మొల్లమాంబ కు ఘన నివాళులు

**చిట్యాల మార్చి 13, ప్రభాతవార్త**



కుమ్మరి శాలివాహన ఆడపడుచు తెలుగు రామాయణం రచయిత్రి తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీ ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా చిట్యాల భవాని కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు తాడూరి చంద్రం, అధ్యక్షులు ఆరూరి సత్తయ్య గౌరవ సలహాదారులు ఆరూరి శ్రీను,బొడ్డుపల్లి చంద్రశేఖర్ , ఖమ్మం పాటి నరసింహ,మిడిదొడ్డి శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఊట్కూరి బాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి రాధారపు గిరి, కోశాధికారి ఖమ్మంపాటి మల్లేష్, సహాయ కార్యదర్శులు నరుకూరి ఊశయ్య, ఆరూరి రమేష్,సిలువేరు రాజు తదితరులు ఉన్నారు.

## ఫీజు పోర్టు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 13** మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫీజు పోర్టు దీక్షకు సంబంధించిన పోస్టర్ను ఆ సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల పరిపాలనలో వివిధ వర్గాలకు ఎంత మేర నిధులు ఖర్చు చేశారో వెల్లడిస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15న హైదరాబాద్లోని ఇందిరాపార్క్ వద్ద ఫీజు పోర్టు దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ దీక్షను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క బీసీ విద్యార్థి ముందుకు వచ్చి పాల్గొనాలని బీసీ విద్యార్థి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు సాగర్ల కరుణాకర్ యాదవ్, నల్గొండ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నల్ల మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# పునరుద్ధరణీయ ఇంధనంతోనే భవిష్యత్తు

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 13, ప్రభాత వార్త:**

నాగార్జున ప్రభుత్వ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా (మార్చి 1213) నిర్వహిస్తున్న "గ్రీన్ ఎనర్జీ రిసోర్సెస్: క్లీన్ ఎన్విరాన్మెంట్ ఇన్ ఇండియా" అనే అంశంపై జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ముగింపు కార్యక్రమం మొదటి సెషన్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ పి. జలపతి ముఖ్య ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించి, పునరుద్ధరింపదగిన ఇంధన వనరులపై విద్యార్థులు, అధ్యాపకులు మరియు పరిశోధకులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో గ్రీన్ మెథడ్స్ మరియు నానోమెటీరియల్స్ పాత్రను ఆయన వివరించారు. మరో అతిథి, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డి.ఎ. పద్మావతి మాట్లాడుతూ.. వివిధ శక్తి వనరుల ఉపయోగాలు మరియు వాటి పరిమితులను విశ్లేషించారు. భారతదేశం 2030 నాటికి 500 బిజూ శిలాజ రహిత ఇంధన లక్ష్యాన్ని చేరుకోవాలని, 2070 నాటికి ఖినెట్‌జీరోఖి సాధించే దిశగా విద్యార్థులు తమ పరిశోధనలను మళ్లించాలని ఆమె సూచించారు. కంప్యూటేషనల్ కెమిస్ట్రీ ద్వారా ఎనర్జీ మెటీరియల్స్ మోడలింగ్ ప్రాధాన్యతను వివరించారు.ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ నవీన్ కుమార్ (ఫార్మా రంగం) మాట్లాడుతూ.. ఫార్మా పరిశ్రమల్లో వ్యర్థాల నిర్వహణ ఖిగ్రీన్ ఫార్మాస్యూటికల్స్ఖి యొక్క ఆవశ్యకతను వివరించారు. పర్యావరణహిత రసాయన శాస్త్రం వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలను




ఆయన ఉదాహరణలతో వివరించారు. అనంతరం అతిథులందరూ పరిశోధనా పత్రాల సావనీర్ ను ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. సముద్రాల ఉపేందర్ ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించిన రసాయన శాస్త్ర విభాగం, ముఖ్యంగా సదస్సు సంచాలకులు ప్రొఫెసర్ అంతటి శ్రీనివాసులును, మరియు వైస్ ప్రిన్సిపల్ డా. పరంగి రవికుమార్ ను అభి నందించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న వక్తలను నిర్వాహకులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. బొలిశెట్టి వెంకటేశ్వర్లు, డాక్టర్ అనిల్ కుమార్ బొజ్జ, డాక్టర్ ఎం. అనిల్ కుమార్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ మునిస్వామి, అకాడమీక్ కోఆర్డినేటర్ బి. నాగరాజు, ఆధాపకులు డాక్టర్ ఎ. మల్లేశం, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, కోటయ్య, జ్యోత్స్న ఇతర విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మొల్లమాంబ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 13**



రామాయణాన్ని తెలుగులో అనువదించిన తొలి మహిళ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం నకిరేకల్ నియోజకవర్గ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మల్ల జయంతి ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని మొల్ల మాంబ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, కుమ్మర సంఘం నాయకులు చేతరాజు వెంకటేశ్వర్లు దొమ్మాటి సైదులు చాకుంట్ల నరసింహ వేమవరపు వెంకట నరసయ్య యోహాదాసు శేషరాజుపల్లి వీరస్వామి నడికుడి వెంకటేశ్వర్లు ఏడుకొండల వెంకన్న సుగ్రీవులు నడికుడి హేమంత్ ఇన్ పాముల సత్తయ్య నడికుడి సైదులు చాకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జెడ్పీటిసి బలరామ్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి..



**కట్టంగూర్, మార్చి 13, ప్రభాతవార్త,** కట్టంగూర్ మాజీ జడ్పీటిసి తరాల బలరామ్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణుల కోలాహలం మధ్య మాజీ జెడ్పీటిసి తరాల బలరామ్ తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సేవ చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలిపారు. మాజీ జెడ్పీటిసి తరాల బలరామ్ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చిరుమర్తి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల సందర్భంగా కట్టంగూర్ మండల కేంద్రం గులాబీ జెండాలతో, ఫ్లెక్సీలతో నిండిపోయింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. తన జన్మదినం సందర్భంగా తరలివచ్చిన ప్రతి కార్యకర్తకు, అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకి తరాల బలరామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డే సైదిరెడ్డి, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్, సర్పంచులు బెల్లి సుధాకర్, వడ్డే మాధవి సైదిరెడ్డి, ఇప్పలపల్లి అనితా శ్రీనివాస్, పెద్ది మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు ఎడ్ల పురుషోత్తం రెడ్డి, మంగదుడ్ల వెంకన్న, బీరెల్లి ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జానీ పాషా, చౌగోని జనార్దన్ గౌడ్, పోగుల నరసింహ, వడ్డే ఏసి సైదిరెడ్డి, అంతటి శ్రీనివాస్, రాచకొండ యాదయ్య, కళ్లెం నాగేశ్వరరావు, అంతటి నగేష్, పోగుల అంజయ్య, ఏకుల సైదులు, సత్యనారాయణ చారి, గాదెపాక కన్నయ్య, పులిగిల్ల వెంకన్న, బొల్లెద్దు యాదయ్య, మేడి రాములు, అంతటి నగేష్, పోగుల తిరుమలేష్ గౌడ్, శ్రీపాద రామకృష్ణ, పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

**కట్టంగూర్, మార్చి 13, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పామనుగుండ్లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు, రెడ్ పెన్స్, బ్లూ పెన్స్, స్కేల్‌లు, జామెట్రీ బాక్స్‌లు, షార్పనర్లు, ఎరైజర్లు తదితర పరీక్షా సామగ్రిని సమాజ సేవాభావంతో మీలా విజయకుమార్ అందజేశారు. ఈ సామగ్రిని ఆయన తల్లిదండ్రు లు కీర్తిశేషులు మీలా రాంనారాయణ-మణెమ్మ గార్ల జ్ఞాపకార్థంగా కుమారుడు మీలా విజయ్ కుమార్ విద్యార్థులకు పరీక్ష సమగ్రని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మీలా విజయకుమార్ విద్యార్థులందరూ బాగా చదువుకుని తల్లిదండ్రుల కు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కష్టంగా భావించి చదవకుండా, ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు సాధించగలరని చెప్పారు. భయాన్ని దూరం చేసుకుని ధైర్యంగా పరీక్షలను రాయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే పదవ తరగతి పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి కూడా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, ఉపాధ్యాయులు రాఘవాచారి, బెల్లి ఆంజనేయులు, హలీం, సుధీర్ కుమార్, విజయరాణి, విద్యార్థులు, గ్రామ కారోబార్ మధు తదితరులు పాల్గొన్నారు.

# మరిపడిగలో పశువులకు ఉచిత వైద్య శిబిరం

### 145 గాలికుంటు వ్యాధి టీకాలు , 30 పశువులకు పరీక్షలు



**గుండాల, మార్చి 13 ప్రభాతవార్త :** మండలంలోని మరిపడిగ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకూబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆర్థికాభివృద్ధికి పశుసంపద కీలకమని, రాష్ట్ర ప్రభుత్వం పశుసంపదను రక్షించేందుకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు ప్రత్యేకంగా టీకాలు వేయడం జరుగుతోందని తెలిపారు. శిబిరంలో మొత్తం 30 పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, 145 గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల సెంటర్ చైర్మన్ రెడ్డి రాజుల మల్లేష్, గ్రామ ఉప సర్పంచ్ చొప్పరి సోమన్న, గోపాలమిత్ర సూపర్ వైజర్ భాను చందర్, వి.ఎ. రాజు, గోపాలమిత్రులు వంగూరిగోవింద్, కృష్ణ, నరేష్, శ్రీను, చంద్రశేఖర్ తోపాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలకు సర్వం సిద్ధం

**వలిగొండ మార్చి 13 ప్రభాతవార్త :**

పదవ తరగతి వార్షిక పరీక్షలకు మండలంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 1) పవిత్ర ఆత్మ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, 2) శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 3) గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లలో సెంటర్లను ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని మండలంలోని మొత్తం వివిధ గ్రామాలలో గల పాఠశాలల నుండి మొత్తం 522 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారని అన్నారు. పరీక్షల నిర్వహణకు ఆయా పాఠశాలల యాజమాన్యం ఉపాధ్యాయ బృందం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా పరిశీలించడం జరిగిందని విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి 9 గంటల లోపు చేరుకో వాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు భయాందోళనకు గురి కాకుండా, వత్తిళ్లకు లోను కాకుండా ప్రశాంతతతో ప్రశాంతమైన వాతా వరణంలో పరీక్షలు రాయాలని, ప్రశ్న పత్రంలో మీకు వచ్చిన ప్రశ్నలకు జవాబులు మొదట రాసి తరువాత మిగిలిన ప్రశ్నల కోసం ఆలోచన చేసి రాసుకోవాలని, ఆందోళన చెందవద్దని సూచించారు.



# భవిష్యత్ తరాల కోసం నీటి వనరుల సంరక్షణ తప్పనిసరి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** భూగర్భ జలాలను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు తగినంత నీటి వనరులు అందుబాటులో ఉంటాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. భూగర్భ జలాల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కేంద్ర భూగర్భ జల మండలి ఆధ్వర్యంలో భూగర్భ జలాల సంరక్షణపై ఇంజనీరింగ్ సలహాదారులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర స్థాయి సహాయకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం నీటి ఎద్దడిని నివారించాలంటే భూగర్భ జల వనరులను కాపాడుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, ఇంకుడు గుంతలు మరియు నీటి కుంటల ద్వారా భూగర్భ జలాలను పెంచేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ నీటి సంరక్షణ కార్యక్రమాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. కేంద్ర భూగర్భ జల శాఖ చేపట్టిన అధ్యయనాలను పూర్తిగా అవగాహన చేసుకొని గ్రామాల్లో అమలు చేయాలని సూచించారు. కేంద్ర భూగర్భ జల మండలి ప్రాంతీయ సంచాలకులు జ్యోతి కుమార్ మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతుల ద్వారా భూగర్భ జల సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా భూగర్భ జల మండలి రూపొందించిన భూగర్భ జల స్థితిగతుల నివేదిక , జిల్లా నీటి పునర్వ్యవస్థీకరణ పటంను అదనపు కలెక్టర్ విడుదల చేశారు. జిల్లా భూగర్భ జల అధికారి జ్యోతి కుమార్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో నీటి ఎద్దడిని నివారించేందుకు భూగర్భ జల వనరులను సంరక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జల మండలి శాస్త్రవేత్త యాదయ్య, రెవెన్యూ విభాగ అధికారి కృష్ణారెడ్డి, జేఏసీ అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, సుధీర్ కుమార్, మాధవ్, సరిత, రేష్మ పిల్లాయి, సర్దాజ్ బాష తదితర అధికారులు పాల్గొన్నారు.

# అవసరానికి మించి బుకింగ్ చేయొద్దు: కలెక్టర్ అనురాగ్ జయంతి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



జిల్లాలో గృహావసరాలకు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహావసరాలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రులకు ఎలాంటి సిలిండర్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లకు సూచించారు. ప్రస్తుతం జిల్లాలో గృహ వినియోగ సిలిండర్లు సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాణిజ్య సిలిండర్లలో మాత్రమే కొంత ఇబ్బంది ఉందని తెలిపారు. అనవసర పుకార్ల కారణంగా ప్రజలు భయపడుతూ అవసరానికి మించి ముందుగానే బుకింగ్ చేసుకోవద్దని కలెక్టర్ సూచించారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల వద్ద ఉన్న నిల్వలు, ఇప్పటివరకు వచ్చిన బుకింగ్‌లు, రోజువారీ సరఫరా వివరాలను సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూటర్లు తమ వద్ద గృహ వినియోగ సిలిండర్ల సరఫరా సాధారణంగానే కొనసాగుతున్నదని, కేవలం వాణిజ్య సిలిండర్లలో మాత్రమే కొంత సమస్య ఉందని కలెక్టర్‌కు వివరించారు. రాబోయే రోజుల్లో కూడా పాఠశాలలు, వసతి గృహాలు, కే.జి.బి.వి పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రులకు సిలిండర్ల కొరత రాకుండా డిమాండ్‌కు అనుగుణంగా ఆర్డర్లు పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమయంలో అవసరమైతే పోలీస్ రక్షణ కల్పిస్తామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో గ్యాస్ సిలిండర్లపై అసత్య ప్రచారం చేయవద్దని హెచ్చరించారు. జిల్లాలో గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే 9281423623 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి.నాగిరెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజారాణి, గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వేగంగా పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

## డూప్లికేట్ ఓట్లు, నకిలీ పేర్ల తొలగింపుపై

## అధికారులకు ఆదేశాలు






**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా సవరణ కోసం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి వీడియో సమావేశం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఆయన సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రాంతాల వారీగా పేర్ల సరిపోల్చే ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. పర్యవేక్షకులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ ఈ ప్రక్రియను పూర్తిచేయాలని తెలిపారు. ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు నమోదుకాకుండా జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. రాజకీయ పార్టీల ద్వారా పోలింగ్ కేంద్ర స్థాయి ప్రతినిధులను నియమించుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులందరికీ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే మరణించిన ఓటర్ల వివరాల తొలగింపు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం, జనాభా వివరాల పరిశీలన, నకిలీ ఓట్ల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, భువనగిరి రెవెన్యూ విభాగాధికారి కృష్ణారెడ్డి, ఎన్నికల విభాగ అధికారి కృష్ణా తదితరులు పాల్గొన్నారు.




# సేంద్రీయ వ్యవసాయమే

## బావి తరాలకు జీవం

మోత్కూర్ రూరల్ మార్చి 13 ప్రభాతవార్త



సేంద్రీయ వ్యవసాయమే భవిష్యత్తు తరాలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుందని మదర్ తెరిసా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఫాదర్ పోలిశెట్టి జూలియన్ అన్నారు. శుక్రవారం పాలడుగు గ్రామంలో మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయ పై అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడారు . ప్రతి ఒక్క రైతు తమ ఇంటి ఆహారం కోసం సేంద్రీయ వ్యవసాయం వైపు వెళ్ళే ప్రయత్నం చేయాలని తెలిపారు. రైతు ఆరోగ్యంగా ఉన్నపుడే రాజ్యం సుభిక్షంగా వర్ధిల్లుతుందని, నేటి వ్యవసాయ ప్రక్రియలో క్రిమిసంహారకమైన ఎరువులను వాడి పండించిన ఆహార పదార్థాలు తినటం మూలంగా రకరకాల క్యాన్సర్లు, షుగర్లు మొదలగు భయంకరమైన రోగాల బారిన పడుతున్నట్లు తెలుపుతూ, ప్రస్తుత ప్రపంచంలో మన భారతదేశం షుగర్ వ్యాధికి కేరాఫ్ అడ్రస్సు గా నిలిచిందని అందుకు రైతులంతా తమ సేంద్రియ పంటల ద్వారా అడ్డుకట్ట వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్ అంతటి భగవంతు గారు, ఉపసర్పంచ్ దడిపెల్లి సైదులు గారు, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్ గారు, సంఘ డైరెక్టర్లు ముక్కముల మచ్చగిరి, యాస మాధవి, యాదయ్య, భూపాల్ రెడ్డి, రైతులు సింగిరెడ్డి నరసింహా రెడ్డి, గొర్ల బిక్షం, బొడిగే మచ్చగిరి, పులగం కవిత, కొంపల్లి నర్సమ్మ, ముక్కెర్ల మహేష్, కొంపల్లి అంజయ్య, ఆళ్ల సోమప్ప, మోత్కూరు చిట్కలయ్య, నర్సయ్య, మల్లిఖార్జున, వెంకన్న, మర్రిపెల్లి ఉప్పేష్, సంఘ సిఈఓ నర్సింహా చారి తదితరులు పాల్గొనడం జరిగినది.

# వోల్టేజ్ సమస్యలపై

## కిసాన్ మోర్చా ఆందోళన



**గుండాల, మార్చి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కిసాన్ మోర్చా నాయకులు ఆందోళన చేపట్టారు. మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కాలి శీను ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఏ.ఇ నరసింహకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో తీవ్ర వోల్టేజ్ సమస్య కొనసాగుతున్నదని తెలిపారు. తక్కువ వోల్టేజ్ కారణంగా రైతుల వ్యవసాయ మోటర్లు, స్టార్టర్లు తరచూ కాలిపోతున్నాయని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. మండలంలో 132 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడితే వోల్టేజ్ సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ వెంపటి సురేష్, ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు సింగారం సోమరాజు, నాయకులు సాయి తేజ, కిషోర్, మైపాల్ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయండి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, మార్చి 13. ప్రభాతవార్త:.** గ్రామాలు పట్టణాల్లో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ఆర్) అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం స్థానిక టి ఎన్ఆర్ గార్డెన్ లో మిర్యాలగూడ నియోజకవర్గం సాయి సన్నాక సమావేశంలో అధ్యక్షో పన్యాసం చేస్తూ ఆయన మిర్యాలగూడ నియోజకవర్గ వాణిజ్యపరంగా ముందున్నప్పటికీ అనేకమంది పేదలున్నారని వారికి ప్రభుత్వ పరంగా విద్య వైద్యం అందించటమే తమ లక్ష్యమని, ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకొని రాజకీయాలక తీతంగా ప్రతి ఒక్కరూ ప్రజా భాగస్వామ్యంతో చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమ అమలులో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రి తోపాటు ప్రస్తుత ప్రాంతీయ ఆసుపత్రి స్థాయిని పెంచడం, రహదారులు,డ్రైనేజీలు,త్రాగు నీటి సమస్యల పరిష్కారం, రింగ్ రోడ్డు ఏర్పాటు తదితర కార్యక్రమాలను చేపట్టెందుకే చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. యూరియాకి సంబంధించి మండలాలవారీ గా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల వారిగా తమకు కేటాయించాలని, సంబంధించి సి ఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు విద్యుత్ సమస్య పరిష్కారం కొరకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పాటు



పడుతుందని, పేదల, అట్టడుగు వర్గాల అభివృద్ధి కొరకు తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణ లు తెచ్చిందన్నారు. సన్నాక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ బూరుగు చంద్రశేఖర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పర్యటించి సంవత్సరం తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అది ప్రధాన అంశాలను తీసుకొని వాటి పై అవగాహనతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వం ఇప్పటివరకు సాధించిన అభివృద్ధి ప్రజలకు తెలియ జేస్తుందన్నారు. అందులో భాగంగానే ఈనెల 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి, ప్రభుత్వ సంస్థలు కార్యాలయంలో ఫైళ్ళ పరిష్కారం చేపట్టినట్లు తెలిపారు. ఎంపీడీవోలు గ్రామాల వారీగా వివిధ సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితా నుంచి ఏప్రిల్ 2 నిర్వహించిన గ్రామ సభల్లో చదివి వినిపించాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభల్లో,మున్సిపల్ పట్టణాల్లో చర్చిం చాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని ఎల్3 నుండి ఎల్ 1 వచ్చిన కొన్ని నీళ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని, ఉగాది నాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలను చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 14 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని, జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరూ పదో తరగతి పరీక్షల్లో శత శాతం ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. పశ్చిమాస్య యుద్ధ నేపథ్యంలో నెలకొన్న ఎల్పీజీ గ్యాస్ కొరతపై ఆయన మాట్లాడుతూ డొమెస్టిక్ సిలిండర్లకు ఎలాంటి కొలత లేదని, వాణిజ్యపరమైన సిలిండర్కు మాత్రమే కోరుతూ ఉందని, ప్రజలు అపోహలు నమ్మొద్దని దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీ లతో ఇప్పటికే సమీక్ష సమావేశం నిర్వహించామని, అక్రమంగా డొమెస్టిక్ కనెక్షన్లను కమర్షియల్ అవసరాలకు వినియోగించిన 16 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రాధామ్యా లను తెలియజేసేలా రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు,మార్గ దర్శకత్వాన్ని నెరవేర్చిన ప్రతి ఒక్కరు పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వ ప్రాధామ్యా అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పుర చైర్ పర్సన్ చిలుకూరు సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలేం పాటి, జిల్లా సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, పీడీ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రాజశేఖర్ రాజు తహశీల్దార్ పి. శ్రీనివాస్, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ ఆర్. మమత ఎంపీడీవోలు శేషగిరి శర్మ, దండా జితేందర్ రెడ్డి, మున్సిపల్ డి ఈ వెంకన్న, డిసిసి అధ్యక్షులు కైలాస్ నేత వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలి

**:. జిల్లా కలెక్టర్ బూరుగు చంద్రశేఖర్.**



**మిర్యాలగూడ, మార్చి 13. ప్రభాతవార్త:.** గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని, తాగునీటికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ బూరుగు చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అనంతరం ఆయన జిల్లా అధికారులతో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి రిజర్వాయర్లు తదితర వివరాలన్నింటిని ఇంజనీరింగ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చివరి వరకు ప్రజలకు ఆయా రిజర్వాయర్ల ద్వారా తాగు నీటిని సరఫరా చేసింది అవసరమైన కన్నీటిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఉదయ సముద్రం ద్వారా నల్గొండ పట్టణానికి చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన నీటి నిలువలు ఉంచటంతో పాటు, ఉదయ సముద్రం కింద సాగవుతున్న పంటల పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించుకొని క్షేత్రస్థాయిలో ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సమన్వయంతో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి పంటలకు నీరు అందించి నివేదిక ఇవ్వాలన్నారు. తాగునీటి రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు సమీక్షించి నివేదిక ఇవ్వాలన్నారు. మిర్యాలగూడ పట్టణానికి తాగు నిలిచే నాగార్జునసాగర్ ప్రాజెక్టు టే లాండ్ ను సందర్శించి నివేదిక ఇవ్వాలని సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేం పాటిని ఆదేశించారు. ఆయా ప్రాక్టిక కింద భూసేకరణ సంబందించిన సమస్య ఉంటే వెంటనే పరిష్కరించాలని, నిధుల చెల్లింపు చవివరాలను సైతం సమర్పించాలన్నారు. ఆ యాప్ వచ్చిందా భూసేకరణకు గుర్తించిన భూములకు సంబంధించి వెంటనే సరిహద్దులు ఏర్పాటు చేసి పెగ్ మార్కింగ్ లేదా కందకలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి

**జూలకంటి రంగారెడ్డి.**



**మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త** ఈనెల 16వ తేదీ నుండి జరగనున్న బడ్జెట్ సమావేశాలో రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే విధంగా నిధులు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరిచే విధంగా చూడాలన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పిన వాటిలో ప్రస్తుతానికి మూడు మాత్రమే అమల్లో ఉన్నాయని, మిగిలినవి తక్షణమే అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి. ప్రజల ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యలపై నిరంతరం పనిచేయాలని సిపిఎం కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో డివిజన్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నమ్మకంగా పనిచేస్తున్నాడే ప్రజాదరణ ఉంటుందని వాటిని సాధించినాడే ప్రజలు ఆకర్షితులు అవుతారని తెలిపారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలన్నారు. పై సమస్యల సాధనకు ఈనెల 20వ తేదీ వరకు రాష్ట్ర పార్టీ ఇచ్చిన కర్తవ్యాలను పూర్తి చేయాలని వారు తెలిపారు. ఈ సమావేశాలలో సిపిఎం రాష్ట్ర సభ్యులు మల్లేష్ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రవి నాయక్ పరుశురాములు వినోద్ నాయక్ పాల్గొన్నారు.




# గ్యాస్ సిలిండర్లు సీజ్

**మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త**



గృహ వినియోగ గ్యాస్ సిలండర్లను కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్న 36 సిలిండర్లను శుక్రవారం పౌర సరఫరాల శాఖ టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. ఎన్ఫోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ డిప్యూటీ తహసీల్దార్లు సైదులు గౌడ్, ముక్తర్, దీపక్, జ్యోతి లు తెలిపిన వివరాల ప్రకారం... గ్యాస్ కొరత నివారణకు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలోని పలు హోటల్స్, ధాబాలు, రిఫీలింగ్ కేంద్రాలపై ఆకస్మిక దాడులు చేసినట్లు పేర్కొన్నారు. దాడుల్లో భాగంగా మంజీరా హోటల్, హైదరాబాద్ బిర్యానీ, రూబీ హోటళ్ల లో వంటల తయారీకి వినియోగిస్తున్న 36 డోమెస్టిక్ సిలిండర్స్ గుర్తించి వాటిని సీజ్ చేయడంతో పాటు అక్రమంగా వినియోగిస్తున్న వారి పై 6ఏ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఆర్ఐ లు ఎస్ రవీందర్ రెడ్డి, ఏ . సైదులు, కుమార్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు వాగులో వ్యక్తి మృతదేహం లభ్యం

**మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలంలోని తడకమల్ల గ్రామ శివారులో ఉన్న పాలేరు వాగులో శుక్రవారం అనంతుల లింగయ్య ( 45) అనే వ్యక్తి మృత దేహం లభ్యం అయింది. కుటుంబ సభ్యులు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.... తడకమల్ల గ్రామానికి చెందిన అనంతుల లింగయ్య గ్రామ శివారులోని పాలేరు వాగు వెంబడి వరిపొలం సాగు చేస్తున్నాడు. ప్రతి రోజూ పాలేరు వాగు దాటి పొలానికి వెళ్లేవాడు. ఈ నెల 12న కూడా పొలానికి వెళ్తున్నానని ఇంటి నుండి వెళ్లిన లింగయ్య రాత్రి వరకు రాక పోవడంతో కుటుంబ సభ్యులు వెతుకుతుండగా పాలేరువాగులో పడి ఉన్న మృతదేహన్ని గుర్తించారు. విషయం తెలిసిన రూరల్ ఎస్సై లక్ష్మయ్య పోస్ట్ మార్టం నిమిత్తం మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి, లింగయ్య కుమారుడు సతీష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

**మాడుగులపల్లి, మార్చి 13 ప్రభాత వార్త**

పేకాట ఆడుతూ పట్టుబడ్డ వ్యక్తులపై కేసునమోదు. స్థానిక పోలీసులు,ఎస్ ఐ క్రిష్ణయ్య తెలిపిన వివరాలు ప్రకారం, మండలంలోని ఆగమోత్కూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు గురువారం రైడ్ చేయగా, పిల్లల మధు, అవిరెండ్ల సుదర్శన్, బంటు సైదులు, బొడ్డు శ్రీను, కంకణాల రవి, గుడపురి మనోజ్, నక్క శంకర్, వల్లపు దాసు పవన్ లలో,2000రూపాయల నగదు ఒక స్కూటి, రెండు సెల్ ఫోన్ల తో పాటు ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా, ఆరుగురు పరారీ అయినట్లు, వారి పై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

# రాబోయే బడ్జెట్లో బీసీలకు అధిక నిధులు కేటాయించాలి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 13, ప్రభాతవార్త**

త్వరలో తెలంగాణ రాష్ట్రం ప్రకటించే బడ్జెట్లో బీసీలకు 50 వేలు కోట్లు కేటా యించి బీసీలకు న్యాయం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది దశాబ్దాల కాలంగా బీసీలను ఓట్లు వేసే యంత్రాలు గానే భావించడం తగదని దామాషా ప్రకారం నిధులు విధులు కేటాయించాలన్నారు ప్రభుత్వం బి సిలకు స్థానిక సంస్థల్లో 17 మాత్రమే రిజర్వేషన్లు కల్పించినప్పటికీ 61శాతం మున్సిపాలిటీలో విజయం సాధించిన విషయాన్ని బీసీల విజయమని అన్నారు రగత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన



హామీ మేరకు ప్రతి బడ్జెట్లో 2వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా ఇంతవరకు అమలు చేయలే దన్నారు. కనీసం ఈ బడ్జెట్ లోనైనా 50 వేల కోట్ల రూపాయలు కేటాయించి బీసీలకు న్యాయం చేయాల ని ఆయన డిమాండ్ చేశారు బీసీలపై దాడులు జరుగుతున్న నేపథ్యం లో బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి సూర్యా పేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపన బోయిన వెంకటేశ్వర్లు, పరికె భరత్ జక్కుల రమణ, ఆర్ శ్రీను లు వున్నారు

# పేద గ్రామీణ క్రీడాకారుడు జాతీయ వాలీబాల్ పోటీలకు ఎంపిక

**నేరేడుచర్ల మార్చి 13 ప్రభాతవార్త**

పేదరికం ప్రతిభకు అడ్డు కాదని నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన మాచర్ల వివేక్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికై నిరూపించాడు, దిర్శించర్ల గ్రామానికి చెందిన మాచర్ల మట్టయ్య నాగమణి కుమారుడు మాచర్ల వివేక్ యూత్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ జట్టు నుండి ఎంపికైనాడు, ఈ నెల 14 నుండి 23 వరకు ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో ఆడనున్నారు, బాల్యం నుండి వాలీబాల్ క్రీడమే ప్రాణంగా భావించి విద్యార్థి దశ నుండి అనేక క్రీడా పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించాడు, దిర్శించర్ల గ్రామంలో యువత వాలీబాల్ క్రీడకు అత్యంత



ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగాలలో వివిధ హోదాలలో ఉన్నారు, వివేక్ వాలీబాల్ క్రీడలో నైపుణ్యం సాధించడానికి గ్రామానికి చెందిన క్రీడాకారులు పంగ వెంకటేశ్వర్లు తురక సైదులు సహాయ సహకారాలు అందించారు, వివేక్ ఎంపిక కావడం ఈ ప్రాంతానికే గర్వకారణం అని గ్రామస్తులు క్రీడాకారులు అభినందించారు, తాను తెలంగాణ జట్టు నుండి జాతీయస్థాయిలో పోటీల్లో పాల్గొనడానికి ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు పిడి ఎం యాదగిరిగిరి ప్రోత్సాహమేనని, జాతీయ వాలీబాల్ జట్టులో స్థానం సంపాదించడమే తన లక్ష్యమన్నారు

# ఉత్సాహభరితంగా ప్రణయకలహోత్సవం, దోపు ఉత్సవం

**మేళ్ళచెరువు మార్చి 13 ప్రభాతవార్త:**

స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగరాకాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయములో శుక్రవారం 28వ కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా తిరువీధి ఉత్సవం, ప్రణయకలహోత్సవం, దోపు ఉత్సవం, ఆశ్వవాహనసేవ, భగవత్ రామానుజా చార్య స్వామివారి అష్టోత్తర శతనామార్చనలు, శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, అభిషేకములు, మంగళ హారతులు, నిత్యపూర్ణాహుతీ, పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు, వేధ పండితుల మంత్రోచ్ఛరణతో, మేళతా లములతో, మంగళవాయిద్యములతో, ఉత్సాహ భరితంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు, శ్రీకుమారి, వినోద్రావు, భార్గవి, రంజిత్రవు, రాజిత, రామూరావు, మేఘన, శ్యామూరావు, ఐశ్వర్య, మునగాల రామమోహన్రావు, అరుణ, యరబెల్లి



మురళీధర్రావు పటేల్, కాచవరపు బాబురావు, నిర్మల, సుధాకర్రావు, విజయలక్ష్మి, నందనమూడి శ్రీనివాసరావు, అనురాధ, శ్రీరామ్, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, ముడుంబై వెంకట క్రిష్ణమాచార్యులు, రంగనాధాచార్యులు, మధుసూధనాచార్యులు, కల్వకుంట్ల వరప్రసాదాచార్యులు, రంగరాజ భట్టర్ స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామివారి శిష్యబృంధం, షంశాబాద్ వేదపాఠశాల విద్యార్థులు, పరిశ్రమ అన్నివిభాగాల అధికారులు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

## 30 వేల విలువగల ఫర్నిచర్ బహూకరణ

**గరిడేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :** మండలంలోని కల్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199394 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలకు 30 వేల రూపాయల విలువైన ప్రధానోపాధ్యాయుల టేబుల్, గ్లాస్, కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థులు అందించిన వితరణను ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వరగాని వెంకటేశ్వర్లు, బచ్చలకూరి నాగయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, విజయభాస్కర్, ఆంజనేయులు, జ్యోతి, ప్రవీణ్, శ్రీనివాస్, సైదులు, సంతోష్, సత్యనారాయణ రెడ్డి, జానకిరామ్ రెడ్డి, నాగిరెడ్డి, సురేందర్, సత్యనారాయణ, సోమయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవి, వెంకట్ రెడ్డి, జగన్, పుష్పలత, విజయ్ కుమారి, నాగయ్య, సైదిరెడ్డి, జ్యోతి, ఎల్లయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక

## ఎంఈఓ చత్రు నాయక్ ,

**గరిడేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతి ప్రవేశాల కోసం మండల స్థాయి ఎంపిక పరీక్షలు ఈ నెల 17న ఉదయం 9 గంటలకు జెడ్పీహెచ్ఎస్ గరిడేపల్లి పాఠశాలలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎంపికలో భాగంగా విద్యార్థులకు మొత్తం 9 మోటార్ క్వాలిటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వీటిలో హైట్, వెయిట్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగుపందెం, 6 10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, వెర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ ఉంటాయని వివరించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 10 మంది బాలురు, 10 మంది బాలికలను జిల్లా స్థాయి ఎంపికలకు పంపిస్తామని తెలిపారు. ఈ పోటీ పరీక్షల్లో పాల్గొనాలంటే 01 092017 నుంచి 31082018 మధ్య జన్మించిన నాలుగో తరగతి విద్యార్థులకు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు స్టడీ సర్టిఫికేట్, జనన ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఐదు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో హాజరుకావాలని సూచించారు. విద్యార్థులు ముందుగా తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ అధికారిక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బి.హుస్సేన్ను సంప్రదించాలని కోరారు.




# బ్రిలియంట్ ఒలంపియాడ్లో గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు

**హుజూర్ నగర్, మార్చి 13:,ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని భారతీయ విధ్యాభవన్ లో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ జాతీయ స్థా యి అవార్డుల ప్రధానోత్సవం 202526 విద్యా సంవత్సరానికి గాను వైభవంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలనుంచి ఎంపికైన ప్రతిభావంతు లైన విద్యార్థులకు ఈ వేడుకల్లో పుర స్కారాలు అందించి అభినందించారు. అందులో భాగంగా హుజూర్ నగర్ పట్టణం గ్రీన్ఉడ్ పాఠశాల విద్యార్థులు నేషనల్, స్టేట్, డిస్ట్రిక్ట్ విభాగాలలో విజేతలుగా నిలిచి, షీల్డ్ సర్టిఫికెట్స్ ను పొందారు. సర్టిఫికెట్స్ పొందిన వారిలో ఐ వేణుగోపాల్, పి రక్షక్, పి ఇషిత, పి సారిక, యం సుహాస్ లు ఉన్నారు. పాఠశాల ఛైర్మన్ తుమ్మ లూర్దు మార్రెడ్డి, డైరెక్టర్ తుమ్మ సరిత, ప్రిన్సిపల్ రాజ రెడ్డి విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠ శాలలో అభినంధించారు

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**నేరేడుచర్ల మార్చి 13 ప్రభాతవార్త**



నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు నేరేడుచర్ల లో సంబంధితఅధికారులు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం స్థానిక పరీక్షా కేంద్రాలలో హాల్టికెట్ నెంబర్లను బెంచీలపైన వేశారు, మొత్తం 676 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నందున నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 190 మంది విద్యార్థులు, ప్రగతి ఇంగ్లీష్ మీడియంలో 180, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 160, శ్రీచైతన్య పాఠశాలలో 146 మంది పరీక్షలు వ్రాయనున్నారు. విద్యార్థులకు పరీక్షా సమయంలో ఏటువంటి ఆబ్బందులు లేకుండా అన్నీ ఏర్పాట్లును పూర్తి చేశారు.

# టి యు సి ఐ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి



**నేరేడుచర్ల మార్చి13 ప్రభాతవార్త**ఈనెల14, 15 తేదీలలో సూర్యాపేటలో నిర్వహించే టి యు సి ఐ రాష్ట్ర రాజకీయ తరగతులను విజయవంతం చేయాలని జిల్లా టియుసిఐ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ కోరారు, ఆయన శుక్రవారం జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా నేరేడు చర్లలో జెండా ఆవిష్కరించిన సందర్భంగామాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భారతదేశంలో బిజెపి చేస్తున్న నాలుగు లేబర్ కార్డు ల మీద చేస్తున్న పోరాటాలు వాటికి సంబంధించిన కార్యక్రమాలను సూర్యాపేటలో జరుపుతున్నందున కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

## రాజాపేట ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్..

రాజాపేట, మార్చి 13 ప్రభాతవార్త

రాజాపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గురుకుల పాఠశాల కళాశాల నర్సరీ లను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



మారుమూల మండలమైన రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, మహిళా డాక్టర్ తప్పకుండా కావాలని సర్పంచి కోయ మధు ఈ సందర్భంగా కోరారు. డాక్టర్, వైద్య సిబ్బంది రోజు వస్తున్నారా? లేదా? అని రిజిస్టర్ చెక్ చేసారు. ఆసుపత్రికి వచ్చిన పెషేంట్స్ తో మాట్లాడారు. ఎందుకు వచ్చారు? అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ఎలా చూస్తున్నారు అని అడిగారు.పి ఎచ్ సి లో రోజు ఒపీ ఎంత మంది వస్తున్నారు. వచ్చిన వాళ్ళ వివరాలు ఆన్లైన్ లో



రిజిస్టర్ చేయాలి. వాళ్ళ చెకప్ తరవాత ఎం ట్రీట్మెంట్ ఇచ్చారు ఎం మెడిసిన్స్ ఇచ్చారు అది కూడా రిజిస్టర్ చేయాలి అన్నారు. ఆసుపత్రి లో ల్యాబ్, మెడికల్, లేబర్ రూమ్ చెక్ చేసారు. గత నెలలో ఎన్ని డెలివరీ లు జరిగాయి? అని అడిగి



తెలుసుకున్నారు. డాక్టర్, వైద్య సిబ్బంది రోజు వస్తున్నారా లేదా అని రిజిస్టర్ చెక్ చేసారు. నిత్యం రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. డాక్టర్ మోసేస్ రాజ్ ఇబ్బంది ద్వారా వివరాలు అడిగి తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. రాజపేటలోని నర్సరీని సందర్శించి ఏపీవో కర్ణాకర్ ఫీల్డ్ అసిస్టెంట్ రజితలకు తగు సూచనలు ఇచ్చారు. గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి వంట సామాగ్రి నిల్వచేసే గది నిర్వహణ పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ గదిని, టాయిలెట్స్ లను పరిశీలించారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ కిషన్, ఆర్ ఐ నర్సింలు ఉన్నారు.




## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి



రాజాపేట మార్చి 13 ప్రభాతవార్త

ప్రసిద్ధి తెలుగు కవయిత్రి కుమ్మరి ఆడపడుచు మొల్లమాంబ 586 జయంతిని శుక్రవారం రాజపేటలో ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజపేట మండల కుమ్మర సంఘం కన్వీనర్ బోనాల వెంకటేశం, జిల్లా సహాయ కార్యదర్శి నాగపూర్ పుల్లయ్య, చెల్మలపల్లి లక్ష్మణ్, స్థానిక సర్పంచ్ కోయ మధు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నెమల మహేందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలేశ, బిజెపి మండల అధ్యక్షుడు రమేష్, కాయితి బాల్రెడ్డి, సోమారం వెంకటయ్య, డాక్టర్ రవి, కుమ్మరి సంఘం స్థానిక అధ్యక్షులు నాగరాజు, నాగపురి కృష్ణ, నాగపురి శేఖర్, ప్రవీణ్, నెమల అంజనేయులు ,కుమార్, రామచంద్రం, నాగపురి సదానందం, కొల్లూరి కర్ణాకర్ పాల్గొన్నారు.

## నూతన పరాభవ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ...

.... రాజాపేట, మార్చి 13 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ పూర్వ ప్రధాన అర్చకులు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహాచార్యులు విజయలక్ష్మి దంపతులు శుక్రవారం రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని సకల దేవత మూర్తులకు మాజీ ప్రధానార్చకులు ప్రత్యేకంగా పూజలు చేసి స్వామివారిని కొలిచారు. పాల్గొన్న భక్త జనులందరికీ గోత్రనామార్చనలతో ఆశీర్వచనం చేశారు. భక్తులనుదేశించి అభిభాషణ చేశారు. పూజలు చేస్తే భక్తితో దేవతలను కొలిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరించారు. పరాభవ నామ సంవత్సరంలో అనుమానాలు లేకుండా సన్మానాలతో ప్రతి ఒక్కరు కొనసాగాలని, కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్, సభ్యులు అభివృద్ధి సేవ కమిటీ చేస్తున్న సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలను కొనియాడారు. భక్తి విత్తు ను నాటిన శ్రీ



రామకృష్ణ సాయి మందిరం నిర్వాహకులు విశ్వ వటవృక్షంగా మారిందని, ఎన్నో దేవాలయాలకు స్ఫూర్తిదాయకంగా మార్గదర్శకంగా నిలిచిందని అభినందించారు. సంవత్సర కాలం పాటు ఆలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి ప్రశంసించారు. అంతకుముందు నల్లన్ తీగల్ లక్ష్మీనరసింహచార్యులు విజయలక్ష్మి దంపతులను అభయాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద దాచేపల్లి శ్రీనివాస్ స్వరూప దంపతులు మంగళహారతులతో స్వాగతం పలికారు. ప్రధాన వీధులలో మేళతాళాలతో పూలు చల్లుతూ మంగళహారతులతో బాణాసంచా కాలుస్తూ స్వాగతం పలికి తమ భక్తిని చాటుకున్నారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ పూర్ణకుంభ స్వాగతం



పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. పాల్గొన్న భక్తులు పాదపూజ చేశారు. ఆశీర్వాదం పొందారు. భక్తులకు స్వయంగా తీర్థప్రసాదాలు అందజేసిన నల్లన్ తీగళ్ లక్ష్మీనరసింహచార్యులు కార్యక్రమాన్ని నిర్వహణ పట్ల ఆలయ నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పంచాంగ ముద్రణ దాతలను సత్కరించారు. ఆలయంలో రామాయణ మహాభారత భాగవత ఉపదేశాలను నిర్వహించేందుకు కాను పూర్తిగా కృషి చేయనున్నట్లు చెప్పగా పాల్గొన్న భక్తులందరూ చప్పట్లతో సంతోషం వ్యక్తం చేసి స్వాగతించారు. ఇలాంటి అద్భుత కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ నిర్వాహకులకు ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులకు పాల్గొన్న భక్తులు కృతజ్ఞతలు చెప్పారు.

## అంగన్వాడిలో స్వపరిపాలన దినోత్సవం



రాజాపేట మార్చి 13 ప్రభాతవా

ర్తాజపేట అంగన్వాడి కేంద్రం 2 లో చిన్నారులే ఒకరోజు తమ బడిని పాలించుకున్నారు. ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులే జిల్లా కలెక్టర్ గా పొలిమేర రోహన్, ఐసిడిఎస్ పిడిగా ఎర్ర గోకుల నితిన్, గ్రామ సర్పంచ్ గా పెద్దోళ్ళ అశ్విన్ , సిడిపిఓ స్థానంలో సాత్విక,ఐసిడిఎస్ సూపర్వైజర్ స్థానంలో మేకల వెన్నెల, అంగన్వాడి టీచర్ స్థానంలో మేకల శ్రీవిద్య. ఆరోగ్య కార్యకర్త అనిత స్థానంలో తార్లపల్లి దక్షిత, ఆశా కార్యకర్త లక్ష్మీ ప్రసన్న స్థానంలో దుబ్బాసి భువనేశ్వరి అంగన్వాడి ఆయా స్థానంలో అగుల్లసౌర్య విధులు నిర్వహించి , వారి పాత్రకు జీవం పోశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ,అంగన్వాడి టీచర్ పార్వతి, ఆరోగ్య కార్యకర్త అనిత, ఆశా కార్యకర్త లక్ష్మీప్రసన్న, అంగన్వాడి ఆయా తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి, మార్చి 13 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం జేతురామ్ తండ లోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయుల యొక్క పాత్రను విద్యార్థులు సంతోషంగా నిర్వర్తించారు .ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ భవిష్యత్తులో అత్యంత స్థానంలో చేరుకోవాలంటే క్రమశిక్షణ చాలా ముఖ్యమని విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అవసరమని విద్యార్థుల లక్ష్యసాధనలో కావలసిన వసతులను తప్పకుండా కల్పిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఏఎపిసి చైర్మన్ నునావత్ కవిత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీణా దేవి, ఉపాధ్యాయులు ప్రతిభ బాసిని అంగన్వాడి టీచర్ సంతోష, విద్యార్థులు పాల్గొన్నారు

## తోఫా కిట్స్ పంపిణీ.

రాజాపేట మార్చి 13 ప్రభాతవార్త .

రఘునాథపురం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,బీర్ల ఫౌడేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత సహకారం తోఫా కిట్స్ ని అందజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్,మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య,ఉప సర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు, వార్డు సభ్యులు,బల్ల హరీష్, డొంకేన శైలజ భాస్కర్,గవ్వల శ్రావణి సిద్ధులు,వడ్లకొండ మధు,ఎర్ర మల్లేష్ మరియు కటకం గణేష్,ఎంగలదాస్ వెంకటేష్,బల్ల యాదేష్,బింగి గణేష్,సామల భాస్కర్, కలకుంట్ల సంపత్,గుజ్జుక బలరాజ్,చెవుల పాండు,కొమ్మగాని శివ,బిదేన శ్రీధర్,రాసురి నర్సయ్య,చల్లూరి చిన్న పోషయ్య,గోలి కిరణ్ పాల్గొన్నారు.

## ధర్నాను జయప్రదం చేయాలి

తుర్కపల్లి ,మార్చి 13 ప్రభాతవార్త

కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ ఎస్ లలో పనిచేసే బోధన, బోధనేతర ఎంఆర్సి సిబ్బంది సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా జరుగుతున్న పోరాటంలో భాగంగా ఈనెల 16న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పి. బిక్షమయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని కస్తూరిబా పాఠశాలలో కరపత్రాలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలనుండి చాకిరిలాగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం మానవతా దృక్పథంతో సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు లక్ష్మి ఎస్ఓ అనిత, యుటిఎఫ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి ఎల్ల స్వామి, సిబ్బంది పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

రాజాపేట, మార్చి 13 ప్రభాతవా

ర్తాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికీ చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జంగ ఏలీయా అనారోగ్యంతో మరణించగా కుటుంబానికి ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఇంజ నరేష్ 5,000/రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కుటుంబ సభ్యులకు జంగ ఏలీయా భార్య మీర్యమ్మ కుతుర్లు ,దివనమ్మ,సుజన లను పరామర్శించారు, కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇంజ స్టీవెన్ పాల్గొన్నారు

## సేంద్రియ వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు మానవ ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చు.

చివ్వెంల, మార్చి 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కుడకుడ క్లస్టర్ గాయంవారిగూడెం రైతు వేదికలో వ్యవసాయ శాఖ తరపున రైతులకు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఏటీఎం టి ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి శాస్త్రవేత్త డి.ఆదర్శ్ పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి విధానం, పచ్చిరొట్ట ఫైర్లు వాడకం వల్ల కలిగే లాభాలు గురించి వివరించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ద్వారా గోమూత్రం, పంట అవశేషాలు వంటి సహజ వనరులను ఉపయోగించి పంటలను సాగు చేయవచ్చు. జీవామృతం, బీజామృతం, మల్చింగ్ వంటి పద్ధతుల ద్వారా మట్టిలో సూక్ష్మ క్రిజీవులు పెరిగి పంటల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీని వల్ల రైతుల ఖర్చులు తగ్గి, దిగుబడి స్థిరంగా ఉండటంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి అవుతుంది. రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అనుసరించడం ద్వారా మట్టి సారవంతం పెంచడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే అవకాశం ఉంటుంది. అందువల్ల రైతులు ఈ విధానంపై అవగాహన పెంచుకుని తమ పొలాల్లో అమలు చేయాలని తెలియజేయటం, జరిగినది .సేంద్రియ వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటు మానవ ఆరోగ్యాన్ని కూడా, పరిరక్షి ంచవచ్చని, కాబట్టే రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులు పాటించాలని తెలిపారు. రైతులు సమగ్ర వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ ఆదాయం రెట్టింపు చేసెపంటలను, ఎంచుకోవాలన్నారు. గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతుల కోసం నిర్వహిస్తున్న వివిధ శిక్షణ, విస్తరణ కార్యకలాపాలు, రైతులకు అందుబాటులో ఉన్న ఉత్పత్తుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి బి.శైలజ రైతులు బానోతు శంకర్, దేవ్సి ంగ్, కుసునోజు శ్రీనివాస్, ఎనిగ శంబ రెడ్డి, సామ బాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఎస్ఎస్‌సి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.

సూర్యాపేట, మార్చి 12 (ప్రభాతవార్త):

జిల్లాలో మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యాశాఖ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 12,364 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 6,380 మంది బాలురు, 5,984 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 20 కేంద్రాల ప్రధానాధికారులు, 19 శాఖాధికారులను నియమించగా, మొత్తం 39 మంది అధికారులు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నారు. అక్రమాలు జరగకుండా ఉండేందుకు 4 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 69 సిట్టింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేపడతారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల భద్రత కోసం ప్రత్యేకంగా క్లోక్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.45 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా, పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సూర్యాపేట డివిజన్‌లోని 41 పరీక్షా కేంద్రాలు, కోదాడ డివిజన్‌లోని 28 పరీక్షా కేంద్రాలు కలిపి మొత్తం 69 ప్రథమ చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ తెలిపారు. సంబంధిత వైద్యాధికారులు ఈ కేంద్రాలకు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని చెప్పారు. విద్యార్థులు పరీక్షలకు ఖాళీ కడుపుతో కాకుండా అల్పాహారం తీసుకుని రావాలని, తమ వెంట త్రాగునీటి బాటిల్ ఉంచుకోవాలని సూచించారు. ప్రయాణ సమయంలో ఎండ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పూర్తి ఆరోగ్యంతో పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షి ంచారు.

## ఆరోగ్య కార్యకర్తలకు 'ఆర్మాన్' యాప్‌పై శిక్షణ.

సూర్యాపేట కలెక్టరేట్, మార్చి 13 (ప్రభాత వార్త) :

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పనిచేస్తున్న 301 మంది మధ్యంతర ఆరోగ్య కార్యకర్తలకు 'ఆర్మాన్' మొబైల్ అనువర్తనం పై శుక్రవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించబడినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పల్లెల్లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఆర్మాన్ సేవలను సమర్థవంతంగా అందించే విధానం పై అవగాహన పొందారు. గ్రామీణ స్థాయిలో పనిచేసే ఆరోగ్య సిబ్బంది గర్భిణీ స్త్రీలు, ప్రసవానంతర తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణపై ప్రజలకు సరైన సూచనలు అందించే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భధారణ సమయంలో జాగ్రత్తలు, టీకాలు, క్షయవ్యాధి, రక్తహీనత, గర్భధారణ మధుమేహం, గర్భిణీ సమయంలో శరీర మార్పులు, శస్త్రచికిత్స ద్వారా ప్రసవం అనంతర జాగ్రత్తలు, కుటుంబ నియంత్రణ పద్ధతులు, శ్వాసకోశ సమస్యలు, క్రిమిజనిత వ్యాధులు, జ్వరం, వెన్నునొప్పి, 20 వారాల తరువాత రక్తస్రావం, ముందస్తు ప్రసవం, ఎచ్ఐవి వ్యాధి, మానసిక ఆరోగ్యం, గర్భధారణ తరువాత తలెత్తే సమస్యలు, ప్రసవానంతర గాయాల నివారణ వంటి మొత్తం 21 అంశాలపై వివరంగా శిక్షణ అందించారు. మొబైల్ ఆధారిత ఆరోగ్య సమాచారాన్ని ఉపయోగించి గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడం ఆర్మాన్ అనువర్తనం ప్రధాన లక్ష ్యమని అధికారులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్మాన్ సంస్థ ప్రతినిధులు డా. భవాని, డా. కావ్య చందన్, డా. విద్యాసాగర్ పాల్గొని ఆరోగ్య కార్యకర్తలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే జిల్లా కార్యక్రమ అధికారి డా. నాజియా తబుస్సుమ్, జిల్లా శిక్షణ నిర్వహణ అధికారి శ్రీలేఖ, ఆరోగ్య విద్యాధికారి రేష్మా



## సుధా బ్యాంక్ పనితీరుకు ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం

### ఐపిఎస్ ట్రైని ఆకెళ్ళ రాఘవేంద్ర.

సూర్యాపేట టౌన్, మార్చి13, ప్రభాతవార్త:

శుక్రవారం సుధా బ్యాంక్ 52వ సర్వసభ్య సమావేశం స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్ లో వాటాదారుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశం లో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ సుధా బ్యాంకు కి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కార ప్రధానం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోటివేషనల్ ట్రైనర్ ఆకెళ్ళ రాఘవేంద్ర మాట్లాడుతూ సుధా బ్యాంక్ సాధించిన ఈ ఘనత సూర్యాపేట జిల్లా కే కాదు యావత్తు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని చెప్పారు. అద్భుతమైన పనితీరుకు క్రమశిక్షణకు ప్రామాణికంగా ఫైవ్ స్టార్ రేటింగ్ ఇచ్చారని బ్యాంకుతో అనుబంధం కలిగిన ప్రతి ఒక్కరూ గర్వపడే పర్వదినం ఇది అని ఆయన చెప్పారు. సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ నిర్వహణలో ప్రతి సంవత్స రము ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ సుధా బ్యాంక్ అగ్రశ్రేణి బ్యాంకుగా ముందుకు వెళుతుందని ఆయన ఆశించారు. బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశానికి బ్యాంకు పాలకవర్గ సభ్యులు ,బ్యాంక్ మేనేజ్మెంట్ బోర్డ్ సభ్యులువైస్ చైర్మన్ కక్కిరేణిచంద్రశేఖర్, డైరెక్టర్స్ ఏపూరి శ్రవణ్ కుమార్ డాక్టర్ మీలా సందీప్ ,అప్పం శ్రీనివాస్ తోట శ్యాం ప్రసాద్, డాక్టర్ మిన్న విజయలక్షి ్మ, అనంతుల శారద, బాణావత్ సుజాత, స్వామి వెంకటేశ్వర్లు ఇరుకుల్లా చెన్నకేశవ రావు వెంపటి వెంకటరమణ, రింగు లక్ష్మీ ్మనారాయణ, భువనగిరి భాస్కర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వాటాదారుల పక్షాన గండూరి శంకర్, పెద్దిరెడ్డి రాజా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ డిప్యూటీ రిజిస్టర్ శ్రీమతి ఇందిరా, పర్యవేక్షణ చేశారు.






## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి.

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

సూర్యాపేట, మార్చి 13, ప్రభాతవార్త:

ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణ సంబంధిత మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎలక్షన్ సూపండెంట్ సంతోష్ పాల్గొన్నారు.

## పగడ్బందీగా పది పరీక్షలు నిర్వహించాలి..

### మండల విద్యాధికారి రాములు నాయక్..

నూతనకల్. మార్చి 13 ప్రభాతవార్త.

.నేటి నుండి నిర్వహించే పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాధికారి రాములు నాయక్ పరీక్ష నిర్వహణ అధికారులను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష నిర్వహణాధికారులకు, ఇన్విజిలేటర్స్ కు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాటా ్లడుతూ



పరీక్షలు పకడ్బం దీగా, సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశిం చారు. జడ్.పి.హెచ్.ఎస్ సెంటర్ లో 212 మంది విద్యార్థులు, విజయ్ మేరీ సెంటర్ లో 200 మంది విద్యార్థులు, మొత్తంగా 412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్స్ కట్ట కృష్ణయ్య, బాల్తు శ్రీనివాస్ లు, డిపార్ట్మెంట్ అధికారులు మోతె శ్రీనివాస్, అశోక్ లు, ఇన్విజిలేటర్స్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమం

జాజిరెడ్డిగూడెం మార్చి 13 (ప్రభాత వార్త):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అర్వపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల సీతారాంపురం, అంగన్వాడి పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి, గ్రామంలోని వాటర్ ట్యాంకులు మరియు డ్రైనేజీ కాలువలకు బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ రావు, ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్ ముదిరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయురాలి సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంకిరెడ్డి ప్రవీణ్, మేడి సంపత్, మాతంగి రేణుకతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతరాజు శ్రీను, బైరాబోయిన మహారాజు, సాయిని శేఖర్, కుంభం వెంకన్న, తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బింగి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్రాల సంతు, మామిడి సురేష్, గుర్రాల నవీన్, కుర్రె రాజీవ్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి

**మేళ్ళచెరువు మార్చి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మేళ్ళచెరువు, మండలములోని అన్ని గ్రామాలలో శుక్రవారం ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు జరిగాయి. పురవీధులు, మురికికాలువల పరి శుభ్రత, కార్యాలయాలు, పాఠశాలలు, దేవాలయాల పరిశుభ్రత, ఇంకా వివిధ కార్యక్రమాలను యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్అలీ పరిశీలించారు. ఈ సందర్భముగా యం.పి.డి.ఓ. మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంయుక్తముగా శ్రద్ధగా పనిచేస్తూ ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమాలలో సర్పంచులు బచ్చు పద్మావతిశీనివాసరెడ్డి, రామిరెడ్డి, వీరారెడ్డి, కనకయ్య, భవానీసత్యనారాయణ, అరుణరమేశ్, మంజులసుధాకర్, శ్రీనివాస్ నాయక్, సైదా, త్రివేణిగోపిరెడ్డి, గోపిక్రిష్ణ, నాగమణి వెదరవి, గురవయ్యయాదవ్, నాగూల్మీరా, సురేశ్, స్వామి, సైదమ్మరాములు, కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్కుమార్, మోసిన్, గురవారెడ్డి, ఉపేంధర్, నాగేంద్రబాబు, రశీద్, రామక్రిష్ణ, సునీత, వెంకటేశ్వర్లు, శ్యామ్కుమార్, దీప్తి, రాజశేఖరెడ్డితో పాటు అన్ని కార్యాలయాల సిబ్బంది, గ్రామపంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**గరిడేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :**



శనివారం నుంచి ఏప్రిల్ 15 వరకు నిర్వహించనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన గరిడేపల్లి లో జడ్.పి.హెచ్.ఎస్, కేజీబీవీ పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.జడ్.పి.హెచ్.ఎస్ కేంద్రంలో 130, కేజీబీవి కేంద్రంలో 107 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. రెండు కేంద్రాల్లో సిఎస్లు, డీఓలు, ఇన్విజిలేటర్లు ఇతర సిబ్బంది విధులు నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగ కేజీబీవీ విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలను ధైర్యంగా రాసి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. దీంతోపాటు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు రవీందర్ రెడ్డి, లింగయ్య, డీఓలు సత్యనారాయణ, శ్రీరామ్ రెడ్డి, ఎస్ఓ శైలజ, సిఆర్పి సాయిలు, రాతికింది రామకృష్ణ, ఆమరవరపు అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో వైద్య శిబిరం

**గరిడేపల్లి, మార్చి 13, ప్రభాతవార్త :**



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఆర్బీఎస్కే టీం ఆధ్వర్యంలో గరిడేపల్లి కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించామని తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థినులకు 14416 హెల్ప్లైన్ గురించి అవగాహన కల్పించి, పరీక్షలకు భయపడకుండా ధైర్యంగా రాయాలని సూచించారు. ఎవరికైనా భయం లేదా ఆందోళన కలిగితే 14416కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఛత్రు నాయక్, ఆర్బీఎస్కే టీం డాక్టర్లు డాక్టర్ ఆరిఫ్, డాక్టర్ ధర్మతేజ, సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఎస్ ఓ శైలజ, ఫార్మసిస్ట్ నాగరాజు, ఏఎన్ఎం వరలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుమల నాద స్వామి కళ్యాణం

**పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు**

**తిరుమలనాథ స్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ తరపున కృషి చేస్తాం:**

**టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు కళ్యాణం లో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే దంపతులు**







**బొమ్మలరామారం మార్చి 14 ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం లోని చీకటి మామిడి గ్రామ శివారులో ఉన్న స్వయంభుగా వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా శుక్రవారం స్వామి వారి కళ్యాణం ఆలయ కమిటీ సభ్యులు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు స్వామివారి కళ్యాణోత్సవంలో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ప్ బీర్ల ఐలయ్య దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. ఆలయ కమిటీ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులకు కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ 450 సంవత్సరాలు చరిత్ర గల తిరుమల్నాథ స్వామి ఆలయాన్ని ప్రభుత్వం తరఫున అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ నిర్వహిస్తారని ఈసారి కళ్యాణంలో పాల్గొనడం ఎంతో అదృష్టమని ఆయన అన్నారు ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆలయం ఉందని ప్రభుత్వం తరఫున ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కళ్యాణ మహోత్సవంలో 110 జంటలు కల్యాణంలో పాల్గొన్నాయి ఆనవాయితీగా మల్యాల గ్రామస్తులు అమ్మవారికి తాళిబొట్టు అందజేయగా వందలాది మంది భక్తులు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.... తిరుమలనాథ స్వామి ఆలయ అభివృద్ధికి టీటీడీ తరపున కృషి చేస్తా: టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు స్వయంభుగా వెలసిన 450 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ తిరుమల స్వామి ఆలయాన్ని టీటీడీ చైర్మన్. టీవీ5 ఛానల్ చైర్మన్ బిఆర్ నాయుడు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలే ప్రధాన అర్చకులు కాండూరి లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో టీడీపీ చైర్మన్ బిఆర్ నాయుడుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని విలేకరుల తొ అనంతరం మాట్లాడుతూ ఆల యప్రాంగణం ఆలయం లో తిరుమలనాథ స్వామి శక్తి ఉందని ఆహ్లాదకరమైన వాతావరణం కూడా ఉందని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఈ ఆలయ నిర్వహకులు టీటీడీ కింద నిధులు కావాలని సంప్రదించలేదని. కమిటీ విజ్ఞప్తి చేస్తే టిటిడి తరఫున స్వామి వారి అభివృద్ధికి కృషి చేస్తామని వారన్నారు... అనంతరం ఆలయ కమిటీ సభ్యులు టిటిడి చైర్మన్ డిఆర్ నాయుడుకు రెండు కోట్ల రూపాయలు టీటీడీ తరపున కేటాయించాలని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడుకు వినతి పత్రం అందజేశారు.. స్వామివారి కల్యాణంలో ప్రముఖులు: శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ బండ్రు శోభారాణి. మదర్ డైరీ చైర్మన్ గుడిపాడి మధుసూదన్ రెడ్డి. ఎమ్మార్వో శ్రీనివాస్ రావు. స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం యాదవ్. సర్పంచులు. మండల నాయకులు పాల్గొన్నారు...

## మండల సర్పంచ్‌ల ఫోరం కార్యవర్గం ఎన్నిక

**నేరేడుచర్ల మార్చ్ 13 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం సర్పంచుల ఫోరం శుక్రవారం సాయంత్రం నేరేడుచర్లలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి సమక్షంలో సమావేశమై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా షేక్ రహీముద్దీన్ (సోమవారం సర్పంచ్) ప్రధాన కార్యదర్శిగా కోడిద అపర్ణ (చిల్లేపల్లి సర్పంచ్) కోశాధికారిగా వంగాల సుజాత(బొడల్ దిన్న సర్పంచ్) ఉపాధ్యక్షులుగా మాలోతు నాగు నాయక్( బూర్గుల తండా సర్పంచ్) పర్వతం వెంకన్న (లాల్ లక్ష్మిపురం సర్పంచ్). ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లసురేష్ రెడ్డి సర్పంచులు పారేపల్లి సత్యనారాయణ చింతకుంట్ల వీరారెడ్డి ఊట్కూరి మాధవరెడ్డి బుర్రి శ్రీనివాస్ గజ్జి సరిత బానోతు మంగమ్మ బానోతు విజయ శానం సుభద్ర కొనుగంటి సుజిత దిండిగాల వనజ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 13, ప్రభాతవార్త :**

పురపాలక సంఘ కార్యాలయం హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 99 రోజు ల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మున్సిపాలిటీ పరిధి లోని 4, 10, 25 వార్డుల లోప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ పారిశుద్ధ్య కార్యక్రమం లో 4 వ వార్డు కౌన్సిలర్ దొంతిరెడ్డి పద్మ ,10 వ వార్డు కౌన్సిలర్ చెన్న గాని సైదులు 25 వ వార్డ్ కౌన్సిల ర్ కోతి సంపత్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, వార్డు ఆఫీసర్లు పి సతీష్, హర్ష వర్ధన్ , శివకుమారి , కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు



## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

**లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని డి ఈ కి వినతి**

**భువనగిరి రూరల్ మార్చి 13 ప్రభాతవార్త** రైతులకు లోవోల్టేజ్ సమస్యను



పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ అందించాలని శుక్రవారం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో విద్యుత్ డి ఇ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగా లో ఓల్టేజ్ తో కేబుల్ వైర్లు,మోటార్లు,స్టార్టర్లు కాలిపోయి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ సమస్యలు పరిష్కరించి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని లేనిచో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రైతుల పక్షాన నాణ్యమైన విద్యుత్ కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పాదరాజు ఉమా శంకర్ రావు, జిల్లా కార్యదర్శి మేడి కోటేష్, 19వ వార్డ్ కౌన్సిలర్ బండారు స్వర్ణలత, మంగు నరసింహారావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాల బండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, కొలిచిలిమా మల్లికార్జున్, ఉషా కిరణ్, కిషన్ జి, నామోజు ఉపేష్, జెర్రి పోతుల భరత్, రావుల సంతు, ప్రేమ్ కుమార్ లు పాల్గొన్నారు.

# జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు.

**వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.**

*సూర్యాపేట, మార్చి 13, ప్రభాతవార్త:*

జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ లకు ఎలాంటి కొరతలేదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. శుక్రవారం అయన అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు, పౌరసరఫరాల అధికారులతో ఎల్పిజి గ్యాస్ సరఫరాపై సమావేశం నిర్వహించారు. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరా లో ఏలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాల్ 4, 15, 509 డొమెస్టిక్ కనెక్షన్లు ఉన్నాయని ప్రస్తుతం జిల్లాలో 17, 647 డొమెస్టిక్ సిలిండర్లు, న552 కమర్షియల్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, గ్యాస్ బుక్ చేసుకున్న రెండు మూడు రోజుల్లోనే వినియోగదారులకు సకాలంలో డెలివరీ చేయడం జరుగుతుందని వివరించారు. కమర్షియల్ సరఫరాలో ఏర్పడిన కొరతను అధిగమించేందుకు ఉపశమనం వైపు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ ను ఎవరైనా కమర్షియల్ గా వాడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరతలేనందున ప్రజలు ఆందోళనకు గురై అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవద్దని కోరారు. సీనియారిటీ ప్రకారం ఏజెన్సీలు గ్యాస్ ను సరఫరా చేయడం జరుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సరిపోయినంతగా ఉందని కలెక్టర్ మరోసారి చెప్పారు. గ్యాస్ బుకింగ్ కు సంబంధించి సర్వర్ సమస్యలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై కూడా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ విషయమై సంబంధిత గ్యాస్ ఏజెన్సీ లతో మాట్లాడడం జరిగిందని, త్వరలోనే సర్వర్ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎవరైనా ఏజెన్సీ నిర్వాహకులు అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పౌర సరఫరా అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై రాము, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక భద్రత అందరి బాధ్యయువత, విద్యార్థులు స్వీయనియంత్రణ కలిగి ఉండాలి.

**సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి.**

**చిన్న వయస్సులో ప్రేమ ఆకర్షణలకు లోనై భవిష్యత్తును కోల్పోవద్దు.**

**కె.నరసింహ, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

*సూర్యాపేట, మార్చి 13, ప్రభాతవార్త:*

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి చందన నర్సింగ్ విద్యాసంస్థల నందు భద్రతా అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ హాజరై విద్యార్థులకు స్వీయ నియంత్రణ, సామాజిక మాధ్యమాల ద్వారా కలిగే నష్టాలు, రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నిర్మూలన, మహిళలు, విద్యార్థుల భద్రత, డ్రగ్స్ మత్తు పదార్థాల నిర్మూలన భద్రతా అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదువుకోవాలని కళలను సాకారం చేసుకోవాలి, తల్లిదండ్రులకు విద్యాసంస్థలకు మంచి పేరు తేవాలని అన్నారు. ఆకతాయిలు చెప్పే మాటలు, చేష్టలను నమ్మి ప్రేమాకర్షణలకు లోనై బంగారు భవిష్యత్తును కోల్పోకూడదు సూచించారు. సామాజిక భద్రతకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని కోరారు. ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాల ద్వారా అధికంగా పౌరులు మరణిస్తున్నారని, అనారోగ్యంతోనో, దేశ రక్షణలోనో మరణించే వారి సంఖ్య కన్నా ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నిర్మూలించడానికి రోడ్డు నియమాల పట్ల, రోడ్డు వినియోగం పట్ల అవగాహన ముందు జాగ్రత్తలే ప్రధాన ఆయుధాలని తెలిపారు. రోడ్డు వినియోగించే సమయంలో చుట్టూ ఉన్న ప్రమాదాలు, అడ్డంకులు గమనించి ముందుకు సాగాలి. రోడ్డు ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, కారులు పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. హెల్మెట్ పెట్టుకోవడం సీట్ బెల్ట్ పెట్టుకోవడం వల్ల మరణాలను తగ్గించవచ్చని అన్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు పెను ముప్పులా మారాయని అపరిచితులకు వ్యక్తిగత సమాచారం పంచుకోవడం వల్ల సైబర్ మోసాలకు గురై ఆర్థికంగా నష్టాల పాలవుతున్నారని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఎవరైనా పరిచయమైతే వారికి వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వకూడదని తెలిపారు. వ్యక్తిగత సమాచారం దొంగిలించి ఫోటోలు మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడతారని అన్నారు. కావున అపరిచితులతో వ్యక్తిగత సమాచారాన్ని వ్యక్తిగత ఫోటోలను బ్యాంకు ఖాతా వివరాలను పంచుకోవద్దని తెలిపారు. సోషల్ మీడియా వినియోగించే సమయంలో జాగ్రత్తగా ఉండాలని కోరారు. యువత పౌరులు డ్రగ్స్ మత్తుకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆరోగ్యాలు కోల్పోతున్నారని అన్నారు. డ్రగ్స్ మత్తులో నేరాలు సైతం చేస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ ను మన సమాజం నుండి తొలగించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని దీనికి సంబంధించిన సమాచారం పోలీసువారికి అందియాలని విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రత పిల్లల భద్రతలో పోలీస్ శాఖ అత్యంత అక్రమంగా ఉందని వేధింపులకు సంబంధించిన సమాచారాన్ని పోలీసు వారికి అందించాలని ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్ సూర్యపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ స్థానిక ఎస్సై బాలు నాయక్ చందన విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.



# వంగపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు

*యాదగిరిగుట్ట మార్చి 13 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందిస్తున్న చికిత్స, మందుల లభ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య సిబ్బంది సిబ్బందికి సలహా ఇచ్చారు. ఎక్స్పైర్ అయిన మందులను వెంటనే తీసేవేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని ఆయన సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు, విధానాన్ని ఆయన వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఓపి సేవలను పెంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజాపేట ను ఆకస్మికంగాసందర్శించిన కలెక్టర్.

**ప్రాథమిక ఆసుపత్రి, గురుకుల పాఠశాల, నర్సరీ లని పరిశీలించిన కలెక్టర్**

**గురుకులంలోని స్టోర్ రూమ్ నిర్వహణ పట్ల అసంతృప్తి**

*రాజాపేట, మార్చి 13 ప్రభాతవార్త*

రాజాపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గురుకుల పాఠశాల కళాశాల నర్సరీ లను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మారుమూల మండలమైన రాజాపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, మహిళా డాక్టర్ తప్పకుండా కావాలని సర్పంచి కోయ మధు ఈ సందర్భంగా కోరారు. డాక్టర్, వైద్య సిబ్బంది రోజు వస్తున్నారా? లేదా? అని రిజిస్టర్ చెక్ చేసారు. ఆసుపత్రికి వచ్చిన పెషేంట్స్ తో మాట్లాడారు. ఎందుకు వచ్చారు? అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ఎలా చూస్తున్నారు అని అడిగారు. పి ఎచ్ సి లో రోజు ఒపీ ఎంత మంది వస్తున్నారు. వచ్చిన వాళ్ళ వివరాలు ఆన్లైన్ లో రిజిస్టర్ చేయాలి. వాళ్ళ చెకప్ తరవాత ఎం ట్రీట్మెంట్ ఇచ్చారు ఎం





మెడిసిన్స్ ఇచ్చారు అది కూడా రిజిస్టర్ చేయాలి అన్నారు. ఆసుపత్రి లో ల్యాబ్, మెడికల్, లేబర్ రూమ్ చెక్ చేసారు. గత నెలలో ఎన్ని డెలివరీ లు జరిగాయి? అని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్, వైద్య సిబ్బంది రోజు వస్తున్నారా లేదా అని రిజిస్టర్ చెక్ చేసారు. నిత్యం రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. డాక్టర్ మోసేస్ రాజ్ ఇబ్బంది ద్వారా వివరాలు అడిగి తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. రాజపేటలోని నర్సరీని సందర్శించి ఏపీవో కర్ణాకర్ ఫీల్డ్ అసిస్టెంట్ రజితలకు తగు సూచనలు ఇచ్చారు. గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి వంట సామాగ్రి నిల్వచేసే గది నిర్వహణ పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ గదిని, టాయిలెట్స్ లను పరిశీలించారు. తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ కిషన్, ఆర్ ఐ నర్సింలు తదితరులు ఉన్నారు. సర్పంచి కోయ మధు, ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్ లు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.

# గ్యాస్ కోసం క్యూ లైన్లు..

**మోత్కూరులో వినియోగదారుల ఇబ్బందులు**

**బుకింగ్ కోసం కార్యాలయం వద్ద పడిగాపులు**

**సిలిండర్ కోసం గంటల తరబడి నిరీక్షణ**

**ఆటోలలో సిలిండర్ల తరలింపుపై ఆరోపణలు**

*మోత్కూరు, మార్చి 13 ప్రభాతవార్త:*

మోత్కూరులో గ్యాస్ గోదాం వద్ద వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శుక్రవారం మోత్కూరు మున్సిపాలిటీలోని గ్యాస్ కార్యాలయం వద్ద ఉదయం నుంచే వినియోగదారులు పెద్ద సంఖ్యలో చేరుకుని బుకింగ్ చేసుకున్నారు. అనంతరం సిలిండర్ పొందేందుకు గోదాం వద్దకు వెళ్లిన వారికి గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉండాల్సి వచ్చింది. ఎక్కువ సమయం ఎండలో నిలబడటం వల్ల సహనం కోల్పోయిన కొందరు వినియోగదారులు ఏజెన్సీ సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. ఒకేసారి పెద్ద సంఖ్యలో వినియోగదారులు చేరుకోవడంతో పరిస్థితిని అదుపులో పెట్టేందుకు ఏజెన్సీ సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ సమస్యలు పూర్తిగా పరిష్కారం కావడం లేదు. ఇదే సమయంలో కొందరు గ్యాస్ సిలిండర్లను ఆటోలలో తరలించి బ్లాక్‌లో నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సిలిండర్లు తరలించడాన్ని చూసిన వినియోగదారులు ఒకరికి ఇన్ని సిలిండర్లు ఇస్తే మాకు ఎలా అందుతాయి? అంటూ ఏజెన్సీ సిబ్బందితో వాగ్వాదానికి దిగుతున్నారు. గ్రామాల్లో గ్యాస్ సరఫరా సక్రమంగా జరగకపోవడం, గోదాం వద్దకు వినియోగదారులు చేరుకోవడం వల్ల పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారుతోంది. ఈ సమస్యపై అధికారులు స్పందించి సరఫరాను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమై డిప్యూటీ తహశీల్దార్ సీహెచ్ యాదగిరి, (ఎల్పీజీ గ్యాస్ గోదాం ఇంచార్జ్) ని వివరణ కోరగా, గ్యాస్ సరఫరా విషయంలో వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గ్రామాల్లో కూడా గ్యాస్ పంపిణీ కొనసాగుతుందని చెప్పారు. కొందరిలో నెలకొన్న అపోహల కారణంగా ఒక్కసారిగా బుకింగ్‌ల కోసం వినియోగదారులు కార్యాలయానికి చేరుకుంటున్నారని అన్నారు. వినియోగదారులు ప్రత్యక్షంగా గోదాం వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, సాధారణ విధానంలో బుకింగ్ చేసుకుంటే సిలిండర్ అందుతుందని చెప్పారు. అపోహలకు లోనుకాకుండా వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.





## రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేట టౌన్, మార్చి 13, ప్రభాతవార్త:
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో గల మాంగల్య షాపింగ్ మాల్ ఉద్యోగులకు రోడ్డు నియమాల పట్ల అవగాహన



కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకు సంబంధించిన సూచనలు చేసిన సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూర్యాపేట పట్టణ ఎస్సై ఏడుకొండలు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భద్రత కార్యక్రమాల గురించి పోలీస్ శాఖ వివరించడం జరుగుతుందని ఎస్సైలు తెలిపారు దీనిలో భాగంగానే రోడ్ అవగాహన కార్యక్రమాల ద్వారా వాహనదారులను ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. ప్రమాదాల నివారణకు అవగాహన నియమాలు పాటించడమే ప్రధాన మార్గమని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదని ఎక్కడపడితే అక్కడ రోడ్లు దాటకూడదని కోరారు.

## తడి పొడి చెత్తలను వేరువేరుగా అందించాలి

### .చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత.

సూర్యాపేట మార్చి 13, ప్రభాతవార్త:
తడి పొడి చెత్త లను వేరువేరుగా అందించేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మిధ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక



29వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ప్రతి వీధిలోకి వచ్చే స్వచ్ఛ ఆటోలకు ప్రజలు అందజేయాలని కోరారు.ప్రతి ఇంట్లో రెండు రకాల చెత్తను తప్పని సరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్లీ ఉపయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెత్తను డ్రైనేజీ, మోరీ, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాలబారిన పడతారని పేర్కొన్నారు. అందుకే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 29 వ వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

మోతె, మార్చి 13 ప్రభాత వార్త...
మోతె మండలంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖ అధికారి గోపాలరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల



నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, తరగతి గదులు, మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.మండలంలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు మోతె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 129 మంది, మోతె ఎంపీపీఎస్ పరీక్ష కేంద్రంలో 84 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్లు తీసుకురావద్దని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ సురేందర్ రెడ్డి, బాషిఫ్ డిపార్ట్మెంట్ అధికారులు శ్యామ్ ,తదితరులు పాల్గొన్నారు.

## అత్యాశకు పోతే ఆర్థిక నష్టం తప్పదు సి ఐ

నరసింహారావు మద్దిరాల మార్చి 13ప్రభాత వార్త :
ప్రజలుఅత్యాశకు పోతే ఆర్థిక నష్టం తప్పదని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు ఎస్ ఐ వీరన్న తెలిపారు శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సామాజిక రక్షణ అంశాల పట్ల స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పోలీస్ శాఖ తరపున మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాదాలు నివారణ తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు వానాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు సీటు బెల్ట్ పెట్టుకోవాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తప్పుడు మార్గంలో వాహనాలను నడవరాదని అలా నడిపినట్లయితే ప్రమాదాలు సంభవిస్తాయని తెలియజేశారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని అపరిచితులకు వ్యక్తిగత సమాచారాన్ని ఫోటోలను ఓటీపీలను ఇవ్వరాదని సూచించారు. యువత పట్ల తల్లిదండ్రులు వారి యొక్క అలవాట్లను గమనించాలని డ్రగ్స్ గంజాయి మత్తుకు యువత బానిస కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

సూర్యాపేట టౌన్, మార్చి 13, ప్రభాతవార్త:
వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ప్రముఖ వ్యాపారవేత్త మొరిశెట్టి ఉపేందర్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర థియేటర్ సమీపంలో



నూతనంగా ఏర్పాటు చేసిన లిల్లీ ప్రవీణా డిజైనింగ్ అండ్ లేడీస్ టైలర్స్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు ఉత్తమ సేవలను అందించి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. అనంతరం లిల్లీ ప్రవీణా డిజైనింగ్ అండ్ లేడీస్ టైలర్స్ నిర్వాహకురాలు చిలుముల ప్రవీణారెడ్డి మాట్లాడుతూ మహిళల కొరకు లేటెస్ట్ డిజైన్లతో అన్ని రకాల డ్రెస్సుల టైలరింగ్,కంప్యూటర్ అండమగ్గం వర్క్ తమ ప్రత్యేకత అని తెలిపారు.మహిళలు తాము అందించే సేవలను వినియోగించుకొని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిలుముల నిరంజన్ రెడ్డి, ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు రాందేని ఆదినారాయణ పాల్గొన్నారు.

## విద్యార్థినీలు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

సూర్యాపేట టౌన్, మార్చి 13, ప్రభాతవార్త:
విద్యార్థినిలు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇమాంపేట కేజీ బివి పాఠశాలలో విద్యార్థినిలు కోతులతో ఇబ్బంది పడుతున్నారని గ్రిల్స్ నిర్మించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిల భద్రతను దృష్టిలో పెట్టుకొని స్ప్రెడ్ ఇంటర్నేషనల్ సంస్థ చైర్మన్ పటేల్ శ్రీధర్ రెడ్డి సహకారంతో లక్ష ఇరవై వేల



వ్యాయంతో మంకీ ప్రొటెక్షన్ గ్రిల్స్ నిర్మించడం అభినందనీయమని అన్నారు. కస్తూర్బా గాంధీ మైనార్టీ బాలికల విద్యాలయం దత్తత తీసుకున్న దగ్గర నుండి ఇప్పటివరకు అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని అన్నారు. కలెక్టరు పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు ఇవ్వడం జరిగిందని వాటిని విద్యార్థినిలకు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో విద్య, వైద్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. విద్యార్థినిలు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్, జి సి డి ఓ పూలన్ దేవి, స్కూల్ ప్రిన్సిపాల్ డి నారాయణమ్మ, ఉపాధ్యాయులు సోనా బేగం, షాహినా బేగం, కాంచన, రాధిక, దేవి, దుర్గ భవాని, జ్యోతి, నిర్మల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

మద్దిరాల మార్చి13ప్రభాత వార్త :
విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ వృత్తిలో ఆకర్షణీయంగా నిలిచారుశుక్రవారం నాడు మండల పరిధిలోని గుట్టకాడి తండా ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. సందర్భంగా విద్యార్థులు వివిధ పాత్రలు ఉపాధ్యాయులుగా రాజకీయ నాయకులుగా పోషించారు. ఎమ్మెల్యేగా జి అఖిల్ ప్రధానోపాధ్యాయులుగా బి రాజేశ్వరి చైర్మన్ గా పాత్రలు పోషించి ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి రాములు ఉపాధ్యాయులు గంట శివప్రసాద్ పాల్గొన్నారు



## వార్డు సభ్యులకు పంచాయతీ రాజ్ చట్టంపై రెండోవిడత శిక్షణ ముగింపు.

సూర్యాపేట, మార్చి 13 ,ప్రభాత వార్త :
చివ్వెంల మండలంలోని రెండవ విడత చెందిన 10 గ్రామాల నూతన వార్డు సభ్యులకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 పై నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. మార్చి 9 నుంచి రెండో విడత నిర్వహించిన ఈ శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులకు కార్యక్రమం ముగింపులో సర్టిఫికెట్లు అందజేశారు.ముగింపు కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి చక్రాల సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సభ్యులు గ్రామాభివృద్ధిలో కీలక భాగస్వాములని, చట్టంపై పూర్తి అవగాహన ఉన్నప్పుడే పారదర్శక పాలన సాధ్యమవుతుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామస్థాయిలో అమలు చేసి ఆదర్శ గ్రామాల నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. అలాగే వార్డు సభ్యులు తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకొని ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణా కార్యక్రమం విజయవంతం కావడంలో మండల పంచాయతీ అధికారి దయాకర్ యాదవ్, శిక్షకులు ఎం. అరవింద్ నారాయణ, ఎస్.కే. సలీం, ఎన్. సుధాకర్, బి. సతీష్ సభ్యులకు పంచాయతీ రాజ్ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ నాయుడు, జూనియర్ అసిస్టెంట్ సరస్వతి, కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పట్టణాన్ని సుందరీకరణ చేయడమే లక్ష్యం




: యాదగిరిగుట్ట మార్చి 13 ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మండలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సుందరీకరణ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఎమ్మెల్యే ప్రభుత్వ వైపు తెలిపారు మున్సిపల్ ఎన్నికల తర్వాత కొత్త పాలకవర్గం మొదటి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. యాదగిరిగుట్ట అన్ని సమస్యలపై కొత్త పాలకవర్గం దాదాపు 23 అంశాలపై చర్చ జరిపారని ఆయన అన్నారు అలాగే యాదగిరిగుట్టలో ఉన్న సమస్యలు డ్రైనేజీ తాగునీరు సాగునీరు విద్యుత్తు సిసి రోడ్లు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు పోతున్నామని ఆయన అన్నారు ప్రజాపాలన పక్కా ప్రణాళిక 99 లో భాగంగా పట్టణంలోని అన్ని ప్రాంతాలను ప్రతి ఇంటిని చూడంగా పరిశీలించి ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయా లేదా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన అన్నారు. యాదగిరిగుట్టలో ఉన్న సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో 15 కోట్ల మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. అవసరమనుకుంటే మరిన్ని నిధులు తెచ్చే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## సబ్ స్టేషన్ ఎదుట బిజెపి ధర్నా



రాజాపేట మార్చి 13 ప్రభాతవార్త

కరెంట్ కోతలు తగ్గించాలని కోరుతూ రాజాపేట సబ్ స్టేషన్ ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. భారతీయ జనతా పార్టి కిసాన్ మోర్చా మండల శాఖ అధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేక రమేష్, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు మాట్లాడారు. రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తానని చెప్పి కనీసం 12 గంటలైనా నాణ్యమైన విద్యుత్ అందించడం లేదని, అదేవిధంగా రైతులకు యూరియా, రైతు భరోసా, పంటకు 7500 ఎకరానికి సరైన సమయంలో ఇస్తానని హామీ ఇచ్చి ఇవ్వడం లేదని, ఎకరానికి బోనస్ క్వింటాలుకు 500 రూపాయలు ఇస్తానని చెప్పి మాట తప్పినందుకు రైతు కూలీలకు 12,500 ఇస్తానని మాట తప్పినందుకు కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తానని మాట తప్పినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఏ ఈ కి వినతి పత్రము ఇచ్చారు. కార్యక్రమంలో కుమ్మరి లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు బర్మా శ్రీశైలం, కార్యదర్శి చాపురం శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు సాధనమైన శంకర్, బిజేవైఎం మండల అధ్యక్షులు మార్క శివ, కాసోజు సంపత్, బూర్గు శేఖర్ రెడ్డి, కాకల్ల నవీన్, మాయాకోటి రాజు, పారుపల్లి సంజీవరెడ్డి, బిర్రు సురేష్, ఐరేణి శ్రీధర్, సంగేమ్ వేణు, కోరుకొప్పుల అజనేయులు, నరేష్, కాజ పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతి

తుర్కపల్లి, మార్చి 13 ప్రభాతవార్త

తుర్కపల్లిలోని ప్రధాన చౌరస్తాలో తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను మండల కుమ్మరి సంఘం కమిటీ అధ్యక్షుడు దేవరుప్పల ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని నిర్వహించారు. కుమ్మరి కులానికై వన్నెతెచ్చిన రామాయణ రచయిత్రి మొల్లమాంబ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మార్చి 13న అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ ఉపాధ్యక్షులు అల్లం దుర్గం కర్ణాకర్, ప్రచార కార్యదర్శి కొండల్, చివిలికపల్లి రాములు తిగుళ్ల బాలకృష్ణ ,ఇంద్రపాలకృష్ణ, రేణిగుంట భాస్కర్, నాగాయపల్లి మల్లేష్, నాగయ్య పల్లి శ్రీనివాస్, పేరాల రాజు ,ఆలేటి శ్రీశైలం దుబ్బాక వెంకటేష్ ,బేతాళ కనకయ్య గణేష్, కిషన్ బిక్షపతి పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

అనంతగిరి మార్చి 13 ప్రభాత వార్త:

మండలంలో శనివారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి తల్లాడా శ్రీనివాసరావు తెలిపారు. పరీక్షల నిర్వహణకు పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, అనంతగిరి మండలం ఐదు పాఠశాలలోని విద్యార్థులతో పాటు నడిగూడెం మండలానికి చెందిన రెండు పాఠశాల విద్యార్థులు పరీక్షల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఈ పరీక్షల్లో 80 మంది విద్యార్థులు పరీక్ష రాసేవారు ఉన్నారని ఆయన అన్నారు. మండల పరిధిలోని త్రిపురవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థులు ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 9.35 గంటల వరకు మాత్రమే కేంద్రంలోకి అనుమతిస్తారని స్పష్టం చేశారు. 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, స్మార్ట్ వాచ్లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను కేంద్రంలోకి అనుమతిలేదని, విద్యార్థులతో పాటు హాల్ టికెట్, ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్, జామెట్రీ పరికరాలను మాత్రమే లోపలికి అనుమతిస్తారని అన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కేంద్రంలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులతో కూడిన ఎఎన్ఎం అందుబాటులో ఉంటాయని, వద్ద కట్టుదిట్ట చర్యలు చేపట్టామని, పరీక్షలు రాసే విద్యార్థులు భయపడకుండా నిర్భయంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులకు సర్పంచ్ శంకుస్థాపన



అనంతగిరి మార్చి 13 ప్రభాత వార్త:

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో లక్షల వ్యయంతో రెండో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు స్థానిక సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు శుక్రవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, రెండో వార్డ్ సభ్యురాలు బుర్ర భవాని, మాజీ సొసైటీ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు, గద్దె రఘు, కొల్లు సుబ్బారావు, చుండూరు మురళి, గుండ్లపల్లి వెంకన్న, గ్రామ శాఖ కంటూ వేణు, దామోలూరి మురళి, బుర్ర నాగ మల్లేశ్వరరావు, నేరెళ్ల నాగేశ్వరరావు, మేళ్లచెరువు చిన్న బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



తుర్కపల్లి ,మార్చి 13 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ తునికి లక్ష్మీరామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాటికొండ నరసింహులు, వార్డు సభ్యులు కొంతం సునీత, కొంతం కళ్యాణి, ఏసబోయిన నాగరాజు, ఎయ్యాంల కనకరాజు, వల్లపు రేఖ, నల్ల మహేష్ ,మన్నే మహేష్ లింగాల కనకయ్య , కొంతం అనురాధ, గ్రామస్తులు పాల్గొన్నారు

## త్యాగానికి ప్రతీక రంజాన్ మాసం

మునగాల ,మార్చి13, ప్రభాతవార్త



:త్యాగానికి సేవకు ప్రతిరూపం రంజాన్ పవిత్ర మాసం అని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని మసీదు నందు నమాజ్ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తితో అల్లాను ప్రార్థిస్తూ నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరుల కోరికలు నెరవేరాలని, కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లింలు ఐక్యతను చాటుతూ పండుగలు ఆచార సాంప్రదాయాలను పరస్పరం గౌరవించుకుంటూ కలిసిమెలిసి ముందుకు సాగాలని కోరారు, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్ఠ నియమంతో పాటించే నెల రోజులు ఒక్కపొద్దు ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్ పి రామయ్య, వేట శివాజీ, నరసింహారావు, గంధం మహేష్, రాజేష్, విజయ్, రవి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

మునగాల, మార్చి 13, ప్రభాతవార్త :



స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో మునగాల గ్రామంలో యశోద హాస్పిటల్ మలక్ పేట్ సోజన్యం తో నిర్వహించటం అభినందనీయం అని కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు అన్నారు. మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకి ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందించడంతోపాటు నాలుగు వేల రూపాయల ఖర్చుతో కూడిన పరీక్షలు కూడా చేస్తున్నారన్నారు. ఈ క్యాంపు లో 500 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి షుగర్, టీశి, నిదిబి, 2దీ నిదిబీవీ, థైరాయిడ్, ఎముకల ఆరోగ్యం నిర్వహించినట్లు తెలిపారు. పల్లె గ్రామాల్లో పట్టణ సేవలు చేరువలకు తీసుకురావటం స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ కుసాధ్యమైందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించడంతోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ ధరించితే దీర్ఘకాలికంగా ఇబ్బందులకు కాకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమం లో సాయి గాయత్రి ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఒరుగంటి కిట్టు, యధా సుధాకర్, వంకాయల స్వాతి ట్రస్ట్ సభ్యులు హైమావతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ ఆలోచనలతోనే ఉజ్వల భవిష్యత్తు.

. కోదాడ, మార్చి 13, ప్రభాతవార్త:



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ ఒక అద్భుతమైన వేదిక అని ఎస్వీ విద్యాసంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంతోనే నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకట నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ప్రదర్శించిన నమూనాలు ఆహుతలను ఆలోచింపచేసాయి. కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ గోవర్ధన్, ఉపాధ్యాయులు నాంచారయ్య, కన్నయ్య రాయుడు, రవీందర్ నాయక్, ఇంగ్లీష్ వెంకన్న, ఆంజనేయులు, దుర్గా ప్రసాద్ వెంకట్, వెంకట రెడ్డి, శాంత కుమారి, రాజేశ్వరి, జ్యోత్స్న సందీప్, కిరణ్మయి, కావ్య, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం పవిత్రమైనది..



**చింతపల్లి, మార్చి13, ప్రభాతవార్త:**
రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన దావత్ఏఇఫ్తార్ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ ప్రార్థనల్లో పాల్గొని, రాష్ట్ర ప్రజలు శాంతిసమృద్ధులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం అనేది త్యాగం, సహనం, దాతృత్వం, సోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన నెల అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్ష సమాజానికి ఆత్మ నియంత్రణ, పరస్పర సహకారం వంటి విలువలను నేర్పుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ప్రతివర్గం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, మైనారిటీ సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ హర్షద్, మండలపార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల గిరి, స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్, ఉపసర్పంచ్, రెహానా సిద్దిక్ బాబా, మాజీ కోఆప్షన్ సభ్యులు రియాజ్, జాంగిర్, మాజీ ఉపసర్పంచ్ సలీం, లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు దోపిడీ

**హాలియా (తిరుమలగిరి సాగర్) ప్రభాతవార్త మార్చి 13:**
మండల కేంద్రం లోని వృద్ధురాలిపై దోపిడి ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో గ్రామానికి చెందిన బత్తుల సందమ్మ తన ఇంట్లో ఒంటరిగా ఉండగా, ముఖానికి మాస్క్ ధరించిన గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించాడు. ఆమె మెడలో ఉన్న సుమారు ఒక తులం నల్లపూసల బంగారు తాడును బలవంతంగా గుంజుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనతో వృద్ధురాలు భయాందోళనకు గురయ్యింది. అనంతరం బాధితురాలి కోడలు బత్తుల లక్ష్మమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. దొంగతనం చేసిన అనుమానితుడు తెల్ల చొక్కా ధరించి ఉన్నట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నుల పంపిణీ



**నడిగూడెం, మార్చి 13, ప్రభాతవార్త**
:మండలంలోని ఈకే పేట తండా గ్రామపంచాయతీ నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ శుక్రవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్ తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షలు మంచిగా రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు ప్రమీల, వార్డు సభ్యులు ధారావత్ అమ్ము, మాధర్, తండా ప్రజలు విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.

## వంగపల్లి లో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం



**యాదగిరిగుట్ట మార్చ్ 13 ప్రభాతవార్త**
యాదగిరిగుట్ట పట్టణంలోని వంగపల్లి గ్రామంలో గ్రామీణా భివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం ఎన్నా ఈజీఎస్ కింద మంజూరైన సిసి రోడ్ల ప్రారంభోత్స వంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్



**తుర్కపల్లి ,మార్చి 13 ప్రభాతవార్త**
తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామ పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె జహంగీర్, వార్డు సభ్యులు పద్మ, పాండు, మహేష్, గ్రామస్తులు కొండ ప్రవీణ్ ,కొండ గణేష్, శివయ్య ,కనుకరాజు ,కన్నయ్య దామోదర్, కొండయ్య, కనకరాజు సురేష్, నవీన్ పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో పోస్ట్ మ్యాన్ మృతి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 13 ప్రభాతవా ర్త**



సంస్థాన్ నారాయణపురం మండలం సర్వే గ్రామానికి చెందిన గ్రామీణ పోస్టల్ ఉద్యోగి బుస వెంకటేశం గుప్తా (58)శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సర్వేల్ గ్రామానికి చెందిన వెంకటేశం విధి నిర్వహణలో భాగంగా దేవి రెడ్డి గూడెం వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య స్వరాజ్యం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పదో తరగతి పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

**తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త**
పదో తరగతి పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాలలో సిఎస్‌లు, డిఒలు, ఎన్విజిలేటర్లకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఏడు ప్రభుత్వ, ఐదు ప్రైవేట్ పాఠశాలలున్నాయని తల్లాడ పాఠశాలలో 180 మంది, ఊర్దుమాత పాఠశాలలో 144 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం పరీక్షలను ఎన్విజిలేటర్లే కీలకంగా మారనున్నారని, పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించినప్పుడే మెరుగైన ఫలితా లు వస్తాయని పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌లు ఝాన్సీరాణి, పవన్, డిఒలు జే.ప్రసాదరావు, ఎస్‌కె. చిన్ను సాహెబ్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**తుర్కపల్లి ,మార్చి 13 ప్రభాతవార్త**
తుర్కపల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ పి మంజూషా రాణి తెలిపారు. తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో 213 మంది ,మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 183 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలో 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒకటి మోడల్ స్కూల్, ఒకటి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ఒకటి పడాల ముత్యాలు మెమోరియల్ పాఠశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు

## ఆలేరు కేంద్రంలో పదవ తరగతి పరీక్షలకు మూడు కేంద్రాలు

**ఆలేరు, మార్చి 13, ప్రభాతవార్త :**
మార్చి 14 శనివారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఆలేరు మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆలేరు, జేఎంజే హై స్కూల్ శ్రీరామకృష్ణ హై స్కూల్, ఆలేరులను పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించినట్లు చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆలేరు పరీక్షా కేంద్రానికి సెంటర్ సూపరింటెండెంట్‌గా దాసరి మంజుల, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా పాల్వాయి వెంకటయ్య బాధ్యతలు నిర్వహించనున్నారు. జేఎంజే హై స్కూల్ పరీక్షా కేంద్రానికి సీఎస్‌గా భగవాన్, డీఓగా రమాదేవి, శ్రీరామకృష్ణ హై స్కూల్ పరీక్షా కేంద్రానికి సీఎస్‌గా ఆకుల వేణుగోపాల్, డీఓగా శ్రీనివాస్ నియమితులైనట్లు తెలిపారు. మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 625 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని, ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉంటుందని తెలిపారు.

## ఆలేరులో మొల్లమాంబ జయంతి వేడుకలు



**ఆలేరు, మార్చి 13, ప్రభాతవార్త :**
ఆలేరు మండల కేంద్రంలో ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన మల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లమాంబ తెలుగు సాహిత్యానికి అందించిన విశేష సేవలను స్మరించుకున్నారు. ఆమె రచనలు సామాజిక ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్, జిల్లా మీడియా విభాగం అధ్యక్షులు గంగదారి శ్రావణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్, కొరుటూరి బిక్షపతి, గంగాధరి ఇస్తారి, కొరుటూరి బాలరాజు, గంగాధరి సత్తయ్య, కొరుటూరి నరసింహులు, కట్కూరి సిద్దులు, గంగాధరి సాయికిరణ్, తాడూరి భాస్కర్, కొరుటూరి ఉపేందర్, గంగాధరి మహేందర్, గ్రామ అధ్యక్షులు గంగాధరి పరమేష్, శనిగరం రవీందర్, తాడూరి గణేష్, నిడిగొండ ఆంజనేయులు, గంగాధరి శ్రీనివాస్, కట్కూరి బాలస్వామి, కొరుటూరి శ్రీనివాస్, కట్కూరి రవి, తేరాల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పారిశుధ్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి:

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 13:**
పట్టణ పరిశుభ్రంగా ఉన్న ప్రజలు భాగస్వామ్యం అయి హాలియా మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుకుందామని మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రరెడ్డి అన్నారు. శుక్రవారం 7వ వార్డులో అన్ని మురికి కాలువలలో పేరుకుపోయిన వ్యర్థాలు మరియు పేరూరు మైనర్ కెనాల్ వెంబడి వ్యర్థాలను జె.సి.బి సహాయంతో తొలగించి వెంటనే మున్సిపల్ ట్రాక్టర్లు లతో తరలించారు. 8,9 వార్డులలో పారిశుద్ధ పనులను పరిశీలించారు. మున్సిపల్ సిబ్బందితో ట్యాంకులను శుభ్రపరిచి మంచినీటిని ప్రజలకు అందజేస్తామన్నారు. పట్టణ పారిశుద్ధంలో ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ తమవంతు పాలు పంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, మజార్ మోహినిద్దీన్, పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త:**



పదోతరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సర్పంచ్ బొర్ర రమేష్ కోరారు. శుక్రవారం మండలంలోని రాయరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ అందజేశారు. అలాగే రేపటినుండి జరగబోయే పరీక్ష కేంద్రానికి ఉచితంగా రవాణా సౌకర్యం కూడా కల్పించబడును విద్యార్థులు 8 గంటల వరకు గ్రామపంచాయతీ నుంచి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుస్మిత, ఉప సర్పంచ్ ఎరుకల శివనాగరాజ్ గౌడ్, వార్డ్ సభ్యులు పాండాల వేదన శ్రీహరి, బొర్ర సత్యలక్ష్మి వెంకటేష్, కంచి మేకల వెంకట్ కుమార్, తిప్పురబోయిన జంగమ్మ జంగయ్య, చినాలా రాజు, ఎర్రంబెల్లి ప్రకాష్, రొంపి ఆనంద్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

**బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త:**



మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు గత మూడు రోజులుగా దేవాదాయశాఖ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్ని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కసిరెడ్డి నారాయణరెడ్డి ఆలయ కమిటీ తో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేశారు అని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. బ్రహోత్సవాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జడ్పీ (చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్, పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్, సందిగారి బసవయ్య, చింతల శ్రీనివాస్ రెడ్డి, గాయపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న క్యామ మల్లేష్

**బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త:**

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ లింగయ్య గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చింతల నాగలక్ష్మి లక్ష్మీనారాయణ, గ్రామ ఉప సర్పంచ్ జిలకపల్లి లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, టిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్, రాష్ట్ర గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుండబోయిన అయోధ్య యాదవ్, నాయకులు యాకరి యాదగిరి, జగన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**భువనగిరి రూరల్ మార్చ్ 13 ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన భువనగిరి మండలం అనంతరం స్టేజీ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి పట్టణం హనుమాన్ వాడకు చెందిన మోతే శ్రీరాములు (38) మోటార్ సైకిల్ పై అన్నం పట్లకు వెళ్లి తిరిగి ప్రయాణంలో అనంతరం చౌరస్తా వద్ద ప్రమాదవశాత్తు చెట్టుకు గుద్దుకొని తలకు తీవ్ర గాయాలై మృతి చెందినట్లు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

## రేపటి ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 16 న రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రకటించారు. 2027 జనగణన మొదటి దశ అయిన హౌస్ లిస్టింగ్ హౌసింగ్ సెంసస్ కు సంబంధించి జిల్లా , చార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొనాల్సి ఉండటంతో, ఆ రోజు సాధారణంగా జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కావున మార్చి 16న ప్రజావాణి కోసం దరఖాస్తులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు ప్రజలు రావద్దని జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అత్యవసర వినతులు ఉన్న వారు తదుపరి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించవచ్చని సూచించారు.

## గతంలో పోలీస్ రిక్రూట్మెంట్ లో కోల్పోయిన వారికి సివిల్ పోలీసు గా దక్కించుకున్నా శివశంకర్, మోనిక.





**.ఆత్మకూర్ ఎం మార్చి 13 ప్రభాతవార్త.** ఆత్మకూర్ ఎం మండల కేంద్రానికి చెందిన పోలీస్ నోటిఫికేషన్ అప్లై చేసుకోగా 2021లో పోలీస్ జాబ్ కొద్ది తేడాతో ఇద్దరు మిస్ కావడంతో రిక్రూట్మెంట్ ఆగిపోయింది అనంతరం మళ్లీ సివిల్ కానిస్టేబుల్ గా ఎలిమినే టీ శివశంకర్ ,లోడీ మోనిక రిక్రూట్మెంట్లో సెలెక్ట్ అయ్యారు గత తొమ్మిది నెలలుగా పి టి సి కరీంనగర్ లో ఇండోర్ స్టేడియం శిక్షణ పూర్తి చేసుకొని పాసింగ్ అవుట్ పరేడ్ పిఓపి కూడా పూర్తి చేసుకొని ఉద్యో గాలు పొందడం జరిగింది పోలీస్ కుటుంబంలో వీరిద్దరూ రిక్రూట్మెంట్ అవడంతో కుటుంబంతోపాటు గ్రామంలో గర్వంగా చెప్పుకొనేటట్టు ఉద్యోగాలు పొందడం హర్షనీయమని వారు పేర్కొంటున్నారు ఈ సందర్భంగా పోలీస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లం రమేష్ గౌడ్ మేకపోతు స్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

భువనగిరి రూరల్ మార్చి 13 ప్రభాతవారనత వభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డి ఆర్ డి ఓ పి డి నాగిరెడ్డి, విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డి ల చేతుల మీదుగా భువనగిరి పట్టణ, మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతికి చెందిన 350 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అండాలు, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, జెండర్ కోఆర్డినేటర్ రమణ, 34వ వార్డు కౌన్సిలర్ సరగడ రాజ్యలక్ష్మి అమర్, 4వ వార్డు కౌన్సిలర్ అరుణ పూర్ణచందర్, పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

**భువనగిరి రూరల్ మార్చి 13 ప్రభాతవార్త**



కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా శుక్రవారం కుమ్మరి సంఘం అధ్యక్షులు చిన్నగారి బాలరాజ్ ఆధ్వర్యంలో కుమ్మరి వాడలోని మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ హాజరై మాట్లాడుతూ రామాయణాన్ని అందరికీ అందుబాటులో ఉండే విధంగా కబయిత్రి మొల్లమాంబ రచించడం, కుమ్మరులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహించారని అన్నారు. బ్రహ్మకు ప్రతిరూపమే కుమ్మరులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ లు బండారు స్వర్ణలత, పచ్చాల జగన్మోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నరసింహ, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, బిజెపి నాయకులతోపాటు పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## ఆసరా పింఛన్ల కోసం రెండేళ్లుగా ఎదురు చూపులు



**బీబీనగర్, మార్చి 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆసరా పింఛన్ల కోసం రెండేళ్లుగా నిరుపేదలు ఎదురు చూస్తున్నారని కొత్తవి రాకపోవడం పాత పింఛను పెరగడం లేదని జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన 25 లక్షల దరఖాస్తులు రెండేళ్లుగా పెండింగ్లో ఉన్నాయని, రెండు లక్షల పెన్షన్లు రద్దు చేశారని ఆఫీసుల చుట్టూ దరఖాస్తుదారులు తిరిగిన అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిన ఆసరా చేయుత ముందుకు సాగడం లేదని, ఎన్నికలకు ముందు మేనిఫెస్టో లో పెట్టి పింఛన్లు పెంచుతామని ప్రకటించిన హామీలు మరిచారని అన్నారు. 2024 25 లో రెండు దఫాలుగా కొత్తగా 24.85 లక్షల దరఖాస్తులను స్వీకరించారని, అర్హులను ఇప్పటివరకు ఎంపిక చేయలేదని అన్నారు. వివిధ కారణాలతో దాదాపు రెండు లక్షల మంది పింఛన్లు రద్దు చేశారని, 2023 24 ప్రకారం 44, 49, 767 మంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఆసరా వికలాంగుల పింఛన్లను రూ. 6016 మిగతా వివిధ పింఛన్దారులకు రూ 4016 పెంచాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 17 తెరపైకి తెచ్చి ఆదాయపరిమితి పేరిట పింఛన్లు తగ్గిస్తే సహించేది లేదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్లు ఇవ్వాల్సిందేనని అన్నారు.

## మల్బరీ తోటలతో అధిక లాభం పద్మశ్రీ డాక్టర్ గజం గోవర్ధన్

భూదాన్ పోచంపల్లి, మార్చి13, ప్రభాత వార్త: మల్బరీ తోటలతో రైతులకు అధిక లాభం వస్తుందని మల్బరీ తోటల వైపు రైతులు మొగ్గు చూపాలని పద్మశ్రీ డాక్టర్ గజం గోవర్ధన్ అన్నారు, శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్రం సెంట్రల్ సిల్క్ బోర్డు ములుగు సిద్దిపేట జిల్లా మరియు రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేళా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, అనంతరం డాక్టర్ పద్మశ్రీ గజం గోవర్ధన్ మాట్లాడుతూ.... పట్టు పంటలో మెళుకువలు ఏ విధంగా జాగ్రత్త పడితే అధిక పంట దిగుబడి వస్తున్న అంశాలపై టెక్నికల్ క్లాసులు, ఉత్పత్తి అయిన పట్టు పంటతో నూతన ఆవిష్కరణ అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ లత, సీనియర్ శాస్త్రవేత్తలు జోహిషాత రాణి, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ వినోద్ కుమార్, రైతులు, పట్టు డీలర్లు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల చిన్నారులు వివిధ వేషధారణలో చక్కగా రాణించారు. ముఖ్య మంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, కలెక్టర్ గా, జిల్లా విద్యాశాఖ అధికారిగా, ఎంఈఓ గా విద్యార్థులు వివిధ హోదాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ మాట్లాడుతూ విలువలతో కూడిన నైతిక విద్య వికాస అభివృద్ధి కోసం శ్రీ సరస్వతి విద్యా నిలయాలు పనిచేస్తున్నా యన్నారు. అనంతరం వివిధ వేషధారణలో అలరించిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాతాజీలు నాగమణి, స్వాతి, మానస, శ్రావణి, జయ, నాగలక్ష్మి, సత్యవతి, పార్వతి, పాఠశాల కార్యాలయ ప్రముఖ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరి పాలన దినోత్సవం

**మాడుగులపల్లి, మార్చి 13 ప్రభాత వార్త**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇందుగుల ల లో ఘనంగా స్వపరి పాలన దినోత్సవం వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా, ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు కే బిక్షం మాట్లాడుతూ, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుటకు, పాఠశాలల్లో ప్రభుత్వ పాలన ఎలా సాగుతుందో విద్యార్థులకు తెలిసేలా, అవగాహనా కల్పించడం జరిగిందని, ఒక్క రోజు విద్యార్థులు ఉపాధ్యాయులు గా, ప్రధానో పాధ్యాయులుగా, ఎంఈఓ గా, డిఈఓగా, జిల్లా కలెక్టర్ గా వ్యవహరించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయులు ఆదిలా బేగం, పద్మ, విద్యా సాగర్ విద్యార్థిని, విద్యార్థులున్నారు.

## గౌతమ్ స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం వేడుకలు

**మాడుగులపల్లి, మార్చి 13 ప్రభాత వార్త**



మండలంలోని ఆగామోత్కూర్ గౌతమ్ ప్రాథమికోన్నత పాఠశాల యందు ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలను శుక్రవారం నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరి తెలిపారు. వారుమాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించు టకు, పాఠశాలలో ప్రభుత్వ పాలన ఎలా జరుగుతుందో తెలియ పరిచేలా అవగాహనా కల్పిస్తూ, విద్యార్థులు, జిల్లా కలెక్టర్ గా, డిఈఓ గా, ఎంఈఓ గా, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయు లుగా, చక్కగా అలరించారని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ రమేష్ రెడ్డి చేతుల మీదుగా బహుమ తులను అందచేశారు.

## నాటక రంగంలో కళాకారులందరూ కళామ తల్లి బిడ్డలే

**మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త**

అన్నాదమ్ములుగా తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయాయి తప్ప నాటక రంగంలో మేము ఒకే కుటుంబ సభ్యులం...కళామతల్లి బిడ్డలమని తెలంగాణ రాష్ట్ర కళాకారుల రంగస్థల సమాఖ్య ఉపాధ్యక్షులు దరుమూరి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందిని అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు శుక్రవారం (ఐదవ రోజు) ప్రముఖ పారిశ్రామికవేత్త రైస్ మిల్లర్స్ కార్యదర్శి పోలిశెట్టి ధనంజయతో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. ఆంధ్ర, తెలంగాణ అన్న తారతమ్యం లేకుండా ఈ నాటిక పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు కళాభివందనాలు తెలిపారు. ప్రదర్శిస్తున్న నాటికలు యువతరానికి మేల్కొల్పే విధంగా ఉన్నాయని, అలాగే నాయకులకు తగిన సూచనలు అందించే విధంగా ఉన్నట్లు తల్లిదండ్రుల పట్ల వారి పిల్లలు అనుసరించాల్సిన విధివిధానాలను తెలియపరిచే విధంగా ఈ నాటికలు ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం శివలీలలు నాటక ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నది. నాటికల అనంతరం నటీనటులకు




నిర్వాహకులకు పారితోషకంతో పాటు షీల్డు ప్రశంసా పత్రాలను అందజేశారు. "మోహినీ భస్మాసుర" పద్య నాటకం అక్కినేని సాంస్కృతిక సమాజం, విజయనగరం, "గేమ్" సాంఘిక నాటిక సిరిమువ్వ కల్చరల్, హైద్రాబాద్ "అమ్మ చెక్కిన బొమ్మ" సాంఘిక నాటిక గోవాడ క్రియేషన్స్, హైద్రాబాద్ వారిచే నాటికలు ప్రదర్శించారు. ప్రేక్షకుల అర్ధరాత్రి వరకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామ చంద్రరావు, అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, రాజారాం పాల్గొన్నారు.

## దాచారంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

**మాడుగులపల్లి, మార్చి 13 ప్రభాత వార్త**



మండలంలోని దాచారం గ్రామంలో జ్వరాల బారిన పడి ఇబ్బందులకు గురవుతున్న వారి కోసం గత మూడు రోజులుగా వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి, మందులను అందచేసినట్లు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామంలో దోమల నివారణకు, మురుగు నీటి నివారణకు చర్యలు తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారి వెంట సర్పంచ్ బెల్లి జానయ్య, పంచాయతీ కార్యదర్శి భవిత, వైద్య సిబ్బంది ఎంఎల్‌హెచ్ పి మణిశ్రీ, ఆశా వర్కర్లు, పుష్ప, మణెమ్మ, రాజేశ్వరి, జ్యోతి తదితరులున్నారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి

**మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త**



తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్ల మాంబ జయంతి పురస్కరించుకొని శుక్రవారం తెలంగాణ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి జమ్మిశెట్టి వేణుగోపాల్, చండీరాణి దంపతులు మాట్లాడుతూ 15వ శతాబ్దంలో కుమ్మరి కులంలో పుట్టి సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రిగా మొల్లమాంబ కీర్తి చిరస్మరణీయం అన్నారు. భవిష్యత్ తరాలకు ఆమె గొప్పతనాన్ని చాటేలా ప్రభుత్వం మొల్లమాంబ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుందనపల్లి బాలకృష్ణ, నాదెండ్ల అయ్యన్న, నరసింహ, పుల్లారావు, రామకృష్ణ, సైదులు ఎలిజాల రామకృష్ణ, నాగమణి, జయమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**డీఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్.**

**మిర్యాలగూడ, మార్చి 13. ప్రభాతవార్త:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలం ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సందర్శించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలుఅందించేందుకు వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ విభాగాలకు చెందిన ఆరుగురు ప్రత్యేక వైద్యులు ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన వారిలో నల్గొండ, మిర్యాలగూడ జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారులు డాక్టర్ వేణుగోపాల్, దీప, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మోహిద్, వైద్యారోగ్య సిబ్బంది, సర్పంచ్ ఇంద్రపల్లి కుమారి, నాయకులు ఇంద్రపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆసిఫ్ అలీ

**మిర్యాలగూడ, మార్చి 13 ప్రభాతవార్త**



ఏటీఎం అవుట్ లెట్ లో డబ్బు గమనించి వాటిని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మిర్యాలగూడ మెయిన్ బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ జి.నరేందర్ కు నిజాయితీగా అప్పగించిన ఖాతాదారుడి ఉదంతం శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ ఈద్గా సమీపంలో గల ఎస్బిఐ ఏటీఎంలో డబ్బు తీసుకునేందుకు ఎండి.ఆసిఫ్అలీ అనే వ్యాపారి వెళ్లగా ఏటిఎం మిషన్ అవుట్ లెట్ వద్ద 10 వేల రూపాయలు ఉండటం గమనించి వాటిని తీసుకుని మిర్యాలగూడ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ మేనేజర్ ను కలిసి వివరించాలని ఆయన లేక పోవడంతో డిప్యూటీ మేనేజర్ జి నరేందర్ కు అప్పగించారు. ఖాతాదారుడి నిజాయితీకి మెచ్చుకుని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఖాజా హామీదుద్దీన్, ఎండిఅస్లాం, ఆరిఫ్ లున్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన కాసోజు ఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో ఆమె కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సంస్థ తరఫున బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న నిరుపేద ప్రజలకు తోడుగా నిలవడం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమని తెలిపారు. అవసరంలో ఉన్న వారికి సంస్థ ఎల్లప్పుడూ సహాయం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గడగోజు ఎల్లాచారి, శంకరాచారి, గణేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలే ఉపాధ్యాయులుగా.. ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలే ఉపాధ్యాయులు, ఉన్నతాధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తూ కార్యక్రమాన్ని శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా బి. సాయి చరణ్, ఎమ్మెల్యేగా జి. చరణ్, కలెక్టర్ గా ఏ. తేరితేష్, డీఈవోగా జి. వాహినీక, ఎంపీడీవోగా ఎం. మునిధర్, ఎమ్మార్వోగా డి. తేజ, ఎంఈఓగా జె. ధీరజ్, కాంప్లెక్స్ హెచ్ఎంగా ఏ. ధనుష్, హెడ్మాస్టర్ గా ఆర్. రిత్విక్, ఏపీసీ చైర్మన్ గా పూర్ణచంద్రగా విద్యార్థులు తమ బాధ్యతలను చక్కగా పోషించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల భవాని మాట్లాడుతూ విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులు, ఉన్నతాధికారుల పాత్రలు పోషిస్తూ ఏ ఆశయాలతో ఆ స్థానాల్లో ఉన్నారో, భవిష్యత్తులో కూడా ఆ దిశగా ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే తమ లక్ష్యాలను సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. మంజుల, కె. వాణి, ఎం. శిరీష, ఏ. యశోద, బి. తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త:** తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా కమిటీ సభ్యుడు తాడూరి చంద్రం ముఖ్య అతిథిగా హాజరై మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కవయిత్రి మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం ప్రపంచ ప్రసిద్ధి చెందినదని, మొల్ల రామాయణాన్ని ప్రతి ఒక్కరు చదవాలన్నారు. సాహిత్య అభివృద్ధికి ముల్లమామ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల శాలివాహన అధ్యక్షుడు పాకాల దినేష్, గ్రామశాఖ అధ్యక్షుడు పాకాల వెంకన్న, ఏరుకొండ నర్సింహ, పాకాల సత్యనారాయణ, పాకాల బాలయ్య, ఐలయ్య, రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త :**





విద్యార్థులకు స్వయంగా అనుభవం కల్పించేందుకు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు కరస్పాండెంట్ తాటి సోమలింగం, ప్రధానోపాధ్యాయుడు బొడిగె రవీందర్ అన్నారు. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక్కరోజు హెచ్ఎం, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా ప్రత్యేక అలంకరణలో పాఠశాలకు వచ్చి వివిధ హోదాల్లో తమ హావభావాలు ప్రదర్శించి మెప్పించారు. ఉపాధ్యాయులుగా తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు తమ తమ సబ్జెక్టులు బోధిస్తూ కొందరూ.. పాఠశాల మైదానంలో క్రీడాపోటీల్లో నిర్వహిస్తూ మరికొందరు విద్యార్థులు తమ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారు. కరస్పాండెంట్ గా నుప్రత్, హెచ్ఎంగా అక్షిత, కేంద్ర విద్యాశాఖ మంత్రిగా చందన, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా దీక్షిత, జడ్పీ చైర్పర్సన్ గా శ్రీకర్, ఎమ్మెల్యేగా శశాంక్, జిల్లా కలెక్టర్ గా భూమిక, అడిషనల్ కలెక్టర్ గా బొడిగె ఆకాష్, జాయింట్ కలెక్టర్ గా గౌతమ్, ఎంపీడీవోగా సాహిత్, జిల్లా విద్యాధికారిగా జీవన్, జిల్లా ఉపవిద్యాధికారి ఉదయ్, మండల విద్యాధికారిగా లాస్య పాఠశాల, తరగతుల నిర్వహణను స్వయంగా పర్యవేక్షించారు. తరగతి గదుల్లోని విద్యార్థులకు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయులుగా తన్విశ్రీ, బిందు, ప్రజ్ఞశ్రీ, రక్షిత్, తన్మయ్ శ్రీ, స్నిథిక్ జై, వివన్, ఖుషి, లిఖిత, శ్రీహన్సిక, లితిక్ష, కల్కి వర్షన్, రిషిదేవ్, హిమశ్రీ, శాన్విక, నందన్, సస్విక్, ధన్యశ్రీ, నందితారాధ్య, జ్యోతిరాదిత్య, తబస్సుమ్, వంశీ తమ విధులు నిర్వహించి ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులుగా వ్యవహరించిన పలువురు విద్యార్థులు ప్రత్యేక వాహన శ్రేణిలో పాఠశాలకు రాగా స్వాగతం పలికారు. బాణసంచా కాల్చి నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, నాయకులుగా మారి బోధించడం, పర్యవేక్షించడం వల్ల కలిగే అనుభూతులు, ఎదురయ్యే ఇబ్బందులు ఎలా ఉంటాయో స్వయంగా తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు. విద్యార్థులు కూడా స్వపరిపాలనలో తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు, ఉపాధ్యాయులు సిలివేరు నరేష్, బండ శేకర్, ఉమ్మెంతల ఉమాశంకర్, కోనేటి యాదగిరి, యాదయ్య, లింగస్వామి, మమత, ప్రవిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలి

### ఎస్ఐ మామిడి రవికుమార్

### పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 35మంది పదోతరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన దోర్నాల కృష్ణ పద్మ దంపతుల కుమారుడు దోర్నాల వంశీ ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్లు, శార్ప్నర్లు, స్కేలు, హాల్ టికెట్ కవర్లను ఎస్ఐ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేసి మాట్లాడారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచాలని సూచించారు. అలాగే గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి పరీక్షలు జీవితంలో తొలి మెట్టు అని, ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరుతూ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు గోగికార్ రమాదేవి మాట్లాడుతూ ఈ సంవత్సరం పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. అందరూ మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మసరం శ్రీనివాసులు, మందుగుల అండాలు, పనకంటి వెంకటరావు, అబ్జల్ షరీఫ్, ఉప్పల పద్మ, గుత్తా రాంరెడ్డి, సల్ల వెంకటరమణ, జిల్లోజు వెంకటేశ్వర్లు, ఎలుగు నరసింహా, ప్రణయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకాపర్తిలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి

**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో తొలి తెలుగు కవయిత్రి అతుకూరి మొల్లమాంబ 586వ జయంతిని కుమ్మరి కుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు



నీలకంఠం నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి గ్రామసర్పంచ్ కాటం వెంకటేశం ముఖ్యఅతిథిగా హాజరై మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు విద్య అవసరం లేదని భావించిన కాలంలో తన ప్రతిభతో రామాయణాన్ని సరళమైన తెలుగులో రచించి తొలి తెలుగు కవయిత్రిగా చరిత్రలో నిలిచారని తెలిపారు. సమాజంలో మహిళలకు సాహిత్య రంగంలో కూడా సమాన స్థానం ఉందని తన రచనల ద్వారా నిరూపించిన గొప్ప వ్యక్తిత్వం మొల్లమాంబదని అన్నారు. 24 వేల శ్లోకాలతో ఉన్న వాల్మీకి రామాయణాన్ని సామాన్యులకు సులభంగా అర్థమయ్యేలా సంక్షిప్తంగా సరళ భాషలో రచించడం ఆమె విశిష్టతగా పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల నుంచి వెలుగులోకి వచ్చిన తొలి తెలుగు కవయిత్రిగా ఆమె సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని రమణారెడ్డి, కుమ్మరి కుల సంఘం నాయకులు ఊట్కూరి రమేష్, నీలకంఠం విజయలింగస్వామి, ఊట్కూరి నరసింహ, సిలువేరు బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు ఏర్పుల యాదయ్య, గంట్ల రవీ, నూతి తిరుమలేష్, ఏర్పుల వెంకటేశం, ఈరటి మహేష్, గుండెబోయిన శంకర్, ఆశా వర్కర్లు మోర అండాలు, దూలం కృష్ణ, భైరబోయిన యాదయ్య, బత్తుల సాయి, భైరబోయిన స్వామి, యాట వేణు, యువజన నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### గోదావరి కిచెన్ కేఫ్ హోటల్ ఘనంగా ప్రారంభం





**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 13** మంచి భోజనం కోసం వచ్చే వినియోగదారులకు నాణ్యమైన పదార్థాలతో చేసినటువంటి ఆహారాన్ని అందించి ఆరోగ్య పరిరక్షణతో పాటు వ్యాపార అభివృద్ధి పొందాలని నార్కెట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ అన్నారు. శుక్రవారం నార్కెట్‌పల్లి పట్టణంలోని కామినేని హాస్పిటల్ రోడ్డులో సన్ షైన్ కాలనీ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన గోదావరి కిచెన్ కేఫ్ హోటల్‌ను నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జేరిపోతుల భరత్ కుమార్ రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు హోటల్ ఇంచార్జులు నిరంజన్, వెంకట్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సట్టు సత్తయ్య, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెల అచ్చాలు, ఉపసర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వడ్డెగోని రామలింగం, ఆమనగంటి ఐలయ్య, జిల్లా మహేష్ కుమార్, బషీర్, సీనియర్ నాయకులు మట్టపల్లి నాగరాజు, మాదాసు నరసింహ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఐతరాజు వెంకటేష్, మాదాసు విజయ్, పుల్లెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన... చిరుమర్తి

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 13



నార్కెట్‌పల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ బొబ్బలి శ్రవణ్ నూతన గృహప్రవేశ మహోత్సవం మరియు వారి కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ శుభకార్యానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిలమర్తి లింగయ్య. హాజరై చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉంది. బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న శ్రవణ్.ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వారి కుటుంబం ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్య సమృద్ధులతో అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో కూడా వారు ప్రజాసేవలో మరింత ముందుకు సాగుతూ పార్టీకి, సమాజానికి మరింత సేవ చేయాలని కోరుకుంటున్నాను. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి. యానాల అశోక్ రెడ్డి. పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి. నడింపల్లి మహేష్. నడింపల్లి నరేష్. ప్రభాకర్ రెడ్డి. పుల్లెంల వెంకట్. బొబ్బలు మల్లేష్. మట్టి పెల్లి రాజు.

## సిఐటియు 13వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి - జిల్లా ఉపాధ్యక్షుడు

నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 13



నార్కెట్‌పల్లి: సిఐటియు నల్లగొండ జిల్లా 13వ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న పిలుపునిచ్చారు. ఈ మహాసభలు ఈ నెల 14న నల్లగొండ పెద్దబండ సెంటర్‌లోని ఎఫ్‌సిఐ ఫంక్షన్ హాల్‌లో జరగనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా సుమారు 300 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. వీరయ్య, హాజరుకానున్నారని చెప్పారు. మహాసభలో కార్మికులకు సంబంధించిన అనేక చట్టాలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నామని తెలిపారు. కావున ఎంపిక చేయబడిన ప్రతినిధులందరూ సమయానికి తప్పకుండా హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

### సర్పంచ్ చెరువులు, కుంటల శుభ్రపరిచే కార్యక్రమం ప్రారంభం



**నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 13** గ్రామాభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నార్కెట్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో చెరువులు, కుంటలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ప్రారంభించారు. గ్రామంలో నీటి వనరులను సంరక్షించడంతో పాటు రాబోయే వర్షాకాలంలో నీరు సమృద్ధిగా నిల్వ ఉండేలా చెరువులు, కుంటలలో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి, వార్డు సభ్యులు వడ్డెగోని రామలింగం, అమనగంటి ఐలయ్య, జిల్లా మహేష్, బషీర్, మాదాసు నర్సింహా, మట్టపల్లి నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చెరువులు, కుంటల శుభ్రపరిచే పనుల్లో పాల్గొన్నారు.

## వృద్ధ మహిళకు ఆర్థిక సహాయం

హుజూర్ నగర్ టౌన్, మార్చి 13, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధి లో ని 25 వ వార్డు పరిధిలో గల సీతారాం నగర్ కు చెందిన బుడిగ సావిత్రమ్మ గత 20 రోజులుగా అనారోగ్యంతో పాటు ఆర్థిక సమస్యలతో బాధపడుతుండగా శుక్రవారం 25 వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ 5 వేలు ఆర్థిక సాయం అందించారు. మెరుగైన వైద్య సేవలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాధితురాలిని పరామర్శిం చి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో 3 వ వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, యాల్లావుల వీరయ్య ఓర్స్ వెంకన్న, తోట ఉపేందర్, పిల్లి.శివ శంకర్,ములకలపల్లి శ్రీను,శీలం సైదులు లుకొత్తపల్లి శ్రీను, గుంజ గౌతమ్, గణప వరపు సైదులు, వెన్నం.నరసింహారావు, మాదాసు శశి తదితరులు పాల్గొన్నారు

## బి.ఆర్.టి.యు రాష్ట్ర కమిటీ సమావేశంలో మాట్లాడుత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్

నకిరేకల్ ప్రభాతవార్త మార్చి

హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో తీళిగిగే రాష్ట్ర అధ్యక్షుడు బి.




రాంబాబు యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన బి.ఆర్.టి.యు రాష్ట్ర కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ , విశిష్ట అతిథి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరైనారు. ఈ సమావేశంలో ఫిబ్రవరి 12న జరిగిన దేశవ్యాప్త సమ్మెపై సమీ క్ష ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లు మే డే ఉత్సవాల నిర్వహణ, ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పోరాటం మరియు మిగతా అంశాలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సంఘటితంగా ముందుకు సాగుదాం అని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తీళిగిగే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ మాట్లాడుతూ తీళిగిగే కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఎస్పీ భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జిగా కత్తుల కాన్షీరామ్ నియామకం

కట్టంగూర్, మార్చి 13, ప్రభాతవార్త,




బహుజన్ సమాజ్ వాది పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా కట్టంగూరు మండలం కల్మెర గ్రామానికి చెందిన కత్తుల కాన్షీరామ్ ని నియమిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రం శేఖర్ తెలిపారు. రాబోయే రోజుల్లో పార్లమెంట్ పరిధిలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాన్షీరామ్ కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఇన్చార్జి కత్తుల కాన్షీరామ్ గారికి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 13

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఎల్లారెడ్డిగూడెం గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శుక్రవారం విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ప్రారంభించారు. నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామ సమాఖ్య, శివ సాయి మహిళా సంఘం ఈ క్యాంటీన్ నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలని విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ఆరోగ్యవంతమైన అల్పాహారాలు, తినుబండారాలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఎం జి యు ఇంజనీర్ శైలజ, నార్కెట్పల్లి ఏపీఎం జీడికల్లు, సీసీ శ్రీనివాస్, పార్వతమ్మ, అనూష మండల సమాఖ్య బాధ్యులు మరియు గ్రామ సమాఖ్య బాధ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు చూచిరాత పుస్తకాల పంపిణీ

భారత్ ఫౌండేషన్ చైర్మన్ పైళ్ల రవీందర్ ఆర్థిక సహకారం



**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చూచిరాత (కాపీ రైటింగ్) పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన భారత్ ఫౌండేషన్ చైర్మన్ పైళ్ల రవీందర్ రూ.5 వేల ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన ఈ పుస్తకాలను ఏపూర్ గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి మాట్లాడారు. చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో మంచి చేతిరాత అలవాటు పెంపొందించడం చాలా అవసరమన్నారు. చూచిరాత పుస్తకాల ద్వారా విద్యార్థులు ప్రతిరోజూ సాధన చేస్తే వారి చేతిరాత మెరుగుపడటమే కాకుండా చదువుపై ఆసక్తి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులకు ఉపయోగకరమైన పుస్తకాలను అందించిన భారత్ ఫౌండేషన్ చైర్మన్ పైళ్ల రవీందర్‌కు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిషె అంజయ్య, ఉపాధ్యాయులు బొడిగె శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో ఘనంగా కవయిత్రి అతుకూరి మొల్లమాంబ జయంతి

చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త :



చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో కవయిత్రి అతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలను కుమ్మరి కుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ముఖ్య అతిథిగా హాజరై మొల్లమం8చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో అతుకూరి మొల్లమాంభ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆమె రచనలు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ జంజి రాజు మాట్లాడుతూ యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్య, సాహిత్య రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం నాయకులు తాడూరి చంద్రం, మండల కన్వీనర్ పాకాల దినేష్, ఏరుకొండ నర్సింహా, నీలకంఠ లింగస్వామి, ఆరూరి శ్రీను, గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆరూరి నర్సింహా, ఉపాధ్యక్షులు ఆరూరి తిరుమలయ్య, కార్యదర్శి ఆరూరి వెంకన్న, కార్యవర్గ సభ్యులు, కుల సంఘం పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం

నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అవగాహన




**చిట్యాల రూరల్, మార్చి 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని తెలిపారు. గ్రామంలోని ఇళ్ల పరిసరాలు, నీటి ట్యాంకులు, కాలువలను పరిశీలిస్తూ ప్రజలకు పరిశుభ్రతపై ప్రజలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని పాటిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జుంజు రాజు, పంచాయతీ కార్యదర్శి శారద, ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ముఖద్వారానికి ఇత్తడి తొడుగులు

శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో సేవ కార్యక్రమం

**నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 13** నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో గోదాదేవి అమ్మవారి ముఖద్వారానికి ఇత్తడి తొడుగులు ఏర్పాటు చేసే సేవ కార్యక్రమాన్ని పట్టణ



కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పాండురంగ ట్రేడర్స్ నిర్వాహకులు పసునూరి పాండురంగయ్య దంపతులు నిర్వహించారు. దేవస్థాన అభివృద్ధి కోసం భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఈ సేవను ఆలయ చైర్మన్ దోస్పాటి ప్రసాద్, అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు భక్తులు అభినందించారు. గోదాదేవి అమ్మవారి కృపా కటాక్షాలు పసునూరి పాండురంగయ్య దంపతులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి సహకారం అవుతుందని భక్తులు ఈ విధంగానే ఆలయ అభివృద్ధికి సహకరిస్తూ ఉండాలని కోరారు. ప్రతి నెల నిర్వహించే మాస కళ్యాణం సుదర్శన హోమం కార్యక్రమాలకు భక్తులతోడ్పాటుతో అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తున్నామని, రానున్న శ్రీరామనవమి వేడుకలకు భక్తులందరూ సహకరించి ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. అమ్మవారి ముఖద్వారానికి ఇత్తడి తొడుగులను అందించిన సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి వేదాశీస్సులు అందించి స్వామి అమ్మవార్ల కృపాకటాక్షాలు కలగాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొని పాండురంగయ్య దంపతులకు అభినందనలు తెలిపారు.

## సైన్స్ కళాశాలలో శ్రమదానం

నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 13



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్-2 ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల పరిసర ప్రాంతాలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, పూల మరియు పండ్ల మొక్కలకు పాదులు చేశారు. కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. వసంత, మాథమాటిక్స్ విభాగాధిపతి డా. జి. ఉపేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. ఏ. శ్రీనివాస్, అధ్యాపకులు డా. ఎన్. కిరణ్ కుమార్, బోధనేతర సిబ్బంది మధుకుమార్, లలిత, పాండు మరియు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నార్కెట్‌పల్లిలో ఘనంగా మొల్ల జయంతి వేడుకలు

నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 13



తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నార్కెట్‌పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మొల్ల జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి మండల శాఖ అధ్యక్షుడు మిడిదొడ్డి రాజు అధ్యక్షత వహించిన కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మనగోటి వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా నార్కెట్‌పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్, ప్రముఖ వ్యాపారవేత్త మర్ల రవీందర్ రెడ్డి పాల్గొని నార్కెట్‌పల్లి మండలంలోని కుమ్మర సంఘానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం నాయకులు మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఆమనగంటి ఐలయ్య, జిల్లా మహేశ్, వీరన్న యువసేన అధ్యక్షుడు మాదాసు నరసింహ, సీనియర్ నాయకులు మట్టపల్లి నాగరాజు, మండల కమిటీ సభ్యులు ఒరుగంటి సైదులు, ఒరుగంటి సత్తయ్య, మిడిదొడ్డి లింగస్వామి, మిడిదొడ్డి పరమేశ్, బండారు బిక్షపతి, రాధారపు సైదులు, రాధారపు మల్లేశం, రాధారపు యాదగిరి, బొడ్డుపల్లి శంకర్, బొడ్డుపల్లి వెంకటేష్, మాసంపల్లి సురేందర్, బొడ్డుపల్లి యాదయ్య, మాసంపల్లి చెన్నయ్య, పెనుమల్ల ఆంజనేయులు, గంగాధరి మధు, నానం చర్ల పరమేష్, బొడ్డుపల్లి వినోద్, కొడిమాల చిరంజీవి, కొడిమాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కవిత జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

మెట్ పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా మండలంలోని జగ్గసాగర్ ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ అధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈసందర్భంగా నలభై మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. పదవతరగతి పరీక్ష ఫలితాల్లో 10/10 మార్కుల శాతం వచ్చిన వారికి రూ.5,000/లు పారితోషికం అందిస్తానని సర్పంచ్ జగన్ గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**చింతలపాలెం ( ప్రభాతవార్త) మార్చి 13:** విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి వారికి బోధన జరిపే స్వ పరిపాలన దినోత్సవంను మండలంలోని కిష్టాపురం గ్రామంలో పీఎం శ్రీ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు . ప్రధానోపాధ్యాయులు కోకల శాంతయ్య ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, మండల, జిల్లా స్థాయి, అధికారులుగా వేషధారణలను వేసుకొని పాత్రలను పోషించి అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశలోనే వివిధ ఉన్నతమైన పదవుల నిర్వహణను అనుభవంలోకి తీసుకు వచ్చే కార్యక్రమమే స్వపరిపాలన దినోత్సవమని అన్నారు. అనంతరం సాయంకాల సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమాలను వీక్షించుటకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాఠశాల ఆవరణానికి చేరి చాలా సంతోషంగా చూశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఇలాంటి కార్యక్రమలను నిర్వహించడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎస్సై సందీప్ రెడ్డి పాల్గొని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎస్సై కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విజయలక్ష్మి, సురేష్, వీరభద్రం, ఉపేందర్, సుగుణ, రమాదేవి, నాగేంద్ర, కనక మహాలక్ష్మి, స్వప్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.